
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 17, నవంబర్ 2023 16 పేజీలు


# బీఆర్ఎస్‌ను గద్దె దింపి
# ప్రజల కష్టాలను తొలగిస్తాం

**తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒక్కసారి అవకాశం ఇవ్వండి**
**మాజీ మంత్రి కొండా సురేఖ**



ప్రభాతవార్త, వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 23వ డివిజన్‌లో గడపగడపకు సురేఖమ్మ అనే కార్యక్రమంలో భాగంగా డివిజన్‌లోని కాలనీలలో గడప గడపకు తిరుగుతూ ప్రజలకు సోనియా గాంధీ ప్రకటించిన ఆరు 2లో...




# గులాబీ దళపతి రాక



**- నేడు పరకాలకు సీఎం కేసీఆర్**
**- బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి**
**- తరలిరానున్న గులాబి శ్రేణులు**
**- భారీ జన సమీకరణే లక్ష్యంగా**
**- ఏర్పాట్లు పూర్తి చేసిన పార్టీ యంత్రాంగం**

పరకాల- ప్రభాతవార్త:

బిఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు పరకాలకు రానున్నారు. పరకాల నియోజకవర్గ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి విజయం కోసం పరకాల పట్టణంలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభలో గులాభి బాస్ పాల్గొని ప్రసంగించ నున్నారు. ఈ మేరకు పార్టీ యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. సభకు పరకాల నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాలకు చెందిన సుమారు 50వేల జనాన్ని సమీకరించే పనిలో పార్టీ నాయకులు నిమగ్నమయ్యారు.

**సభతో మరింత ఊపు తేవాలన్నదే లక్ష్యం....**

పరకాల గడ్డపై మరోసారి గులాభి జెండా ఎగురవేయాలని పట్టుదలతో బిఆర్ఎస్ ముందుకు సాగుతోంది. అందులో భాగంగా నేడు జరిగే సీఎం సభ ద్వారా మరింత ఊపు తీసుకొచ్చి గత ఎన్నికల కంటే ఎక్కువ మెజార్టీ సాధించాలన్న లక్ష్యంగా కనిపిస్తుంది. దీంతో ఈ సారి మెజార్టీపైనే గులాభి నాయకత్వం దృష్టి సారిం చింది. ఇందుకోసం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఇంచార్జిలకు బాధ్యతలు అప్ప గించడంతో వారు ముమ్మరంగా ప్రచారం నిర్వ హిస్తున్నారు. అంతే గాకుండా పల్లె పల్లెన అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ప్రచారానికి కేసీఆర్ బహిరంగ సభతో మరింత ఊపు ఇవ్వాలన్న లక్ష్యంతో పార్టీ నేతలు ఉన్నారు. పర కాలలో జరిగే ఎన్నికల ప్రచార సభ బిఆర్ఎస్ విజ యానికి బాటలు వేయ డమే కాకుండా భారీ మెజార్టీ సాధించేందుకు దోహదపడుతుందని పార్టీ వర్గాలు అంటున్నాయి.

**భారీగా ఏర్పాట్లు....**

ముఖ్యమంత్రి కేసిఆర్ రాక ఖరారైనప్పటి నుంచే పరకాలలో ఎమ్మెల్యే అనుచరులు బిఆర్ఎస్ నాయకులు ఏర్పాట్లలో మునిగి పోయారు. నియోజకవర్గం నుంచి జన సమీపకరణ రప్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నందున దానికి తగ్గట్లుగా సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. సీఎం మాట్లాడే వేధికకు సభ ప్రాంగణానికి నిబంధనల ప్రకారం మధ్య దూరం ఉంచారు. పోలీస్ శాఖ సూచనల ప్రకారం భారీ గేట్లు ప్రైవేశ ద్వారాలను ఏర్పాటు చేశారు భద్రతకు సంబందించిన అన్ని రకాల ఏర్పాట్లను పోలీస్శాఖ ఏర్పాటు చేసుకుంటుంది.

**ఛలో పరకాల....**

పరకాల నియోజకవర్గంలోని బిఆర్ఎస్ శ్రేణులన్ని ఛలో పరకాల అంటున్నాయి. ఏడు మండలాల నుంచి దారులన్ని పరకాల వైపు సాగు తున్నాయి. శాసన సభ ఎన్నికలకు సంబందించి పరకాల సభ నుంచే పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే ఆయా మండలాల నాయకులు వాహనాలను సిద్దం చేసి పెట్టారు. గీసుగొండ సంగెం వంటి దూర ప్రాంతాల నుంచి బస్సులు, వ్యాన్సుల్లో జన సమీకరణ చేసేందుకు సర్వం సిద్దం చేశారు.

**కట్టుదిట్టమైన భద్రత.....**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు పరకాలకు వస్తున్న సీఎం కేసిఆర్ సభకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. డీసీపీ రవీందర్, ఏసీపీ కిషోర్కుమార్ సభ ప్రాంగణాన్ని పర్యవేక్షించారు. బందోబస్తులో పాల్గొని పోలీస్ సిబ్బందితో గురువారం పరకాలలో సమావేశం అయ్యారు. ఈ మేరకు సభలో అనుసరించాల్సిన భద్రత ఏర్పాట్లు, చర్యలపై వారికి ఆదేశాలు జారీ చేశారు. సభ ప్రాంగణం పక్కనే సీఎం హెలిక్యాప్టర్ కోసం ప్రత్యేకంగా హెలిప్యాడ్ నిర్మించారు. డాగ్, బాంబ్స్కాడ్లతో పరిశీలించేలా ఏర్పాట్లు చేశారు. ఎన్నికల నేపథ్యం కావడంతో సంబంధిత నిఘా బృందాలు, ఆడిట్, వీడియో తదితర సర్వే బృందాలు సీఎం సభపైన దృష్టి పెట్టారు. ఇప్పటికే సభ ఏర్పాట్లు ఎంత మందికి కుర్చీలు వేస్తున్నారు. తదితర అంశాలపై ఆరా తీస్తున్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

ప్రభాతవార్త- పాలకుర్తి:

తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కొనసాగేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అందుకు కారణం బిఆర్ఎస్ సంక్షేమ పథకాలే అని పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు అన్నారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గ బూత్ స్థాయి కన్వీనర్ కో కన్వీనర్ల సమావేశం బృందావన్ గార్డెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాభోయే రోజుల్లో ప్రతి కార్యకర్త పార్టీ కోసం కష్టించి పనిచేయాలని వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకొని వెళ్లాలన్నారు. ఇంకా రాభోయే పనులను మన పార్టీ మానిఫేస్టో గురించి ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. జనబలం లేని వారు డబ్బులకు ఆశపడి పార్టీ మారి వెళ్తారు. వెళ్లిన వాళ్లంతా మళ్లీ మన పార్టీకి రావడానికి సిద్దంగా ఉన్నారన్నారు. మనం ఈ ఎన్నికల్లో గెలిచి పాలకుర్తి నియోజకవర్గంలో మళ్లీ బిఆర్ఎస్ జెండా పాతడం ఖాయమన్నిరు. ఈ సమావేశంలో ఉషాదయకర్రావు, ఎస్, సుధాకర్, ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి, గంపగోవర్ధన్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ను గద్దె దింపి ప్రజల కష్టాలను తొలగిస్తాం

మొదటి పేజి తరువాయి :

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 23వ డివిజన్లో గడపగడపకు సురేఖమ్మ అనే కార్యక్రమంలో భాగంగా డివిజన్లోని కాలనీలలో గడప గడపకు తిరుగుతూ ప్రజలకు సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటి ప్రచారంలో మాజీ మంత్రి కొండా సురేఖ వివరించారు. ఈ సందర్భంగా గోపాల స్వామి గుడి, పద్మశాలి ఫంక్షన్ హాల్, యెలుగం శ్రీనివాస్ లైన్, మాస్టర్ హోటల్, 80 ఫీట్ రోడ్, ఇందిరాగాంధీ విగ్రహం,మార్కండేయ టెంపుల్, ముస్లింవాడ, తుమ్మలగుంట మైసమ్మ గుడి, బాల సంఘం, ఎలక్ట్రిసిటీ ఆఫీస్ ఏరియా ప్రాంతాలలో వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కొండా సరేఖ జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, అధికారంలోకి రాగానే హామీలన్నింటినీ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీకి ప్రజలు పట్టం కట్టడం ఖాయమని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు



అందిస్తూ ప్రజా శ్రేయస్సు ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ గెలుపుకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తుందని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అందరూ బలపరచాలని కోరడం జరిగింది. కాంగ్రెసన పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలతో కూరుకుపోయిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అట్టడుగు వర్గాల నుంచి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని తెలియజేశారు. గతంలో తాను చేసిన అభివృద్ధి తప్ప ఇప్పుడు ఏమి అభివృద్ధి జరగలేదని, ఈ దోపిడి ప్రభుత్వాన్ని అంతమోదించడానికి ప్రతి ఒక్కరూ చేయి గుర్తుపై ఓటు వేయాలని మాజీ మంత్రి కొండా సురేఖ కోరడం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కాంటెస్ట్ కార్పోరేటర్లు, మహిళ నాయకులు, కార్యక్తలు, కొండా అభిమానులు పాల్గొన్నారు.



## వివాహాలకు అడ్డంకిగా ఎన్నికల కోడ్..!వివాహాలకు అడ్డంకిగా ఎన్నికల కోడ్..!

**-కఠిన నిబంధనలతో ఇబ్బందులు**

**-ఆంక్షలతో అవస్థలు**

**ప్రభాతవార్త వరంగల్:**

కార్తీకమాసం ప్రారంభం కావడంతో శుభకార్యాలు నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభ మైయ్యాయి. ఆశ్వీయుజ మాసంలో అంతంగా శుభకార్యాలు లేకపోవడంతో ఎక్కడి కక్కడ నిలిచిపోయాయి. కార్తీకమాసం పవిత్రమై నందున శుభకార్యాలు నిర్వహించేందుకు ప్రజలు ముందుకు వచ్చారు. ఎన్నికల నియమావళి అమలు జరుగుతుండటంతో వివాహాలకు కొంత ఇబ్బందిగానే మారింది. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేస్తుండటంతో వివాహాలు జరుపుకునేందుకు కావాల్సిన సామాగ్రిని కొనుగోలు చేసుకుని సిద్ధం చేసుకోవాలంటే ఆంక్షలు అవస్థలకు దారితీస్తున్నాయి. ఈనెల 16 నుంచి శుభముహుర్తాలు ప్రారంభకానున్నాయి. వివాహాలు, శుభకార్యాలు జరిపేందుకు దుస్తులు, బంగారం, నగదు తదితర వస్తువులను సిద్ధం చేసుకోవాలి. వివాహం నిర్వహించాలంటే ఖర్చుతో కూడుకున్న పని. ఈ నేపథ్యంలో ధైర్యంగా ముందుకెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్లితో సీజ్ చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఎక్కడికక్కడ చెక్పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో పెళ్లిండ్లకు, శుభకార్యాలకు కావాల్సిన నగదును తీసుకెళ్లాలంటే వెనకడుగు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. పంక్షన్హాల్ బుక్ చేసుకోవాలన్నా టెంట్లు, వంట మనుషులు, బంగారం, దస్తులు కొనుగోలు చేసుకోవాలంటే పెద్దమొత్తంలో పైకాన్ని తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఎక్కడైనా పట్టుబడితే ఆధారాలు చూపించకపోతే సీజ్ చేస్తారు. తిరిగి విడిపించుకోవాలంటే సమయం తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల ఆంక్షలు ఇబ్బందిగా మారాయి. ప్రస్తుతం ఎన్నికల ప్రచారాలు నిర్వహించడం సభలు, సమావేశాలు వివిధ పార్టీల అభ్యర్థులు ఏర్పాటు చేస్తుండటంతో పంక్షన్ హాల్లు కూడా దొరకని పరిస్థితి నెలకొంది. దీంతో శుభకార్యాలు నిర్వహించుకోవాలనుకునే ముందస్తుగా బుక్ చేసుకోవాల్సి వస్తుంది. వివాహాలకై కార్లు, బస్సులు అవసరం. ఎన్నికల షెడ్యూల్ జారీకాగానే వివిధ పార్టీల అభ్యర్థులు కార్లను ప్రచారం నిమిత్తం బుక్ చేసుకోవడంతో దొరకడం లేదు. పలువురు అభ్యర్థులు ప్రైవేట్ వాహనాలను ప్రచారానికి వినియోగిస్తున్నారు. శుభకార్యాలు నిర్వహించు కోవాలనుకునే వారికి వాహనాల కొరత ఏర్పడింది. ఇది ఇలా ఉండగా డిజిటల్ లావాదేవీలు కూడా పెద్దమొత్తంలో చేసే పరిస్థితి లేదు. రూపాయలు లక్షకు మించి డిజిటల్ లావాదేవి నిర్వహిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. డిజిటల్ లావాదేవీలపై కూడా నిఘా ఉంచారు. ఏమాత్రం అనుమానం వచ్చిన నోటీసులు జారీ చేస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కేసులు కూడా నమోదులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుభకార్యాలు నిర్వహించేందుకు జంకుతున్నారు. కార్తీకమాసంలో ప్రతి ఒక్కరూ శుభకార్యాలను నిర్వహించుకోవాలని చూస్తుంటారు. అనుకోకుండా ఎన్నికలు రావడంతో ఆలోచనలో పడ్డారు. ఇబ్బందులు ఎదుర్కొన్న దానికంటే ఎన్నికలు అయిన తరువాతే కార్యక్రమాలు నిర్వహించు కుంటే బాగుంటుందని పలువురు ఏమైన ప్పటికి ఎన్నికల కోడ్ ఆంక్షలు శుభకార్యాలపై పడిందనడంలో సందేహం లేదు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ అందరి బాధ్యత

**ప్రజాస్వామ్య పరిరక్షనే సీనియర్ సిటిజన్స్ కర్తవ్యం**

**ఓటు హక్కుపై సీనియర్ సిటిజన్స్ మనోగతం**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రజల్లో చైతన్యం రావాలని నియోజకవర్గాల అభివృద్ది ఓటుతోనే సాధ్యమని,ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ కర్తవ్యంగా భావించాలని సీనియర్ సిటిజన్లు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.ఓటు అనే వజ్రాయుధంతోనే సమర్థుడు,సేవాభావం కలిగిన వ్యక్తిని ప్రజా ప్రతినిధిగా పట్టం కట్టాలి.ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును నిజాయితీగా వినియోగించుకోవాలని వారు సూచిస్తున్నారు.శాసనసభ ఎన్నికల నేపథ్యంలో పలువురు సీనియర్ సిటిజన్స్ తమ అభిప్రాయాలను వెల్లడించారు.వృద్దులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం హర్షణీయం 80 ఏళ్లు పైబడిన వయోవృద్దులకు,నడువలేని దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం కల్పించడం పట్ల మా అసోసియేషన్ తరపున ఎన్నికల కమిషన్కు కృతజ్ఞతలు తెలుపుతున్నాము.జిల్లాలో కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష ఆధ్వర్యంలో ఎన్నికల అధికారులు పకడ్బంధీగా ఏర్పాట్లు చేశారు.మా అసోసియేషన్ ప్రతినిధులు ఆ వృద్దుల,దివ్యాంగుల ఇంటింటా ఓటు హక్కు వినియోగంపై ప్రచారం చేశాం.ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి.యువ శక్తికి ప్రధాన్యం ఇవ్వాలి.

# జిల్లాలో ఎన్నికల బరిలో 95 మంది అభ్యర్థులు

- ఈ నెల 30న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలి
- విలేఖరుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 16 – ప్రభాతవార్త:

నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తదుపరి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 95 మంది అభ్యర్థులు పోటీలో నిలిచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. గురువారం ఐడీఓసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో పోటీలో ఉన్న అభ్యర్థులు, పోస్టల్ బ్యాలెట్ ఫారం 12, 12డీ ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీకి వెబ్ కాస్టింగ్ పోలింగ్ కేంద్రాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, సీజర్స్ సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు, శాంతిభద్రతలు పర్యవేక్షణ పరిశీలకులు తదితర అంశాలపై ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఈ నెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఐదు నియోజకవర్గాల్లో 136 మంది అభ్యర్థులు, 211 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారని, 13వ తేదీన పరిశీలనలో 16 మంది అనర్హులుగాను, 15వ తేదీన 25 మంది నామినేషన్లు ఉప సంహరించుకున్నట్లు చెప్పారు. పినపాకలో 18 మంది, ఇల్లెందులో 20 మంది, కొత్తగూడెంలో 30 మంది, అశ్వారావుపేటలో 14 మంది, భద్రాచలంలో 13 మంది కలిపి మొత్తం 95 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు చెప్పారు. వీరిలో గుర్తింపు పొందిన రాష్ట్ర, జాతీయ పార్టీల నుంచి 20 మంది, రిజిస్టర్డ్ పొలిటికల్ పార్టీలు 28 మంది, స్వతంత్ర అభ్యర్థులు 47 మంది ఉన్నట్లు చెప్పారు. జిల్లాలో 4,71,745 మంది పురుషులు, 4,94,650 మంది మహిళలు, 44 మంది ఇతరులు కలిపి 9,66,439 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో 300 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 512 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 2,93,73,711 కోట్ల నగదు, 2,48,01,333 కోట్ల విలువైన మద్యం, ఇతర వస్తువులు కలిపి రూ.6,85,11,795 కోట్లు సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డీపీఆర్వో శీలం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### వైద్య సేవలపై అవగాహన కలిగి ఉండాలి



చెన్నారావుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త

వైద్య సేవలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ సరోజ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఎంపిహెచ్‌డబ్ల్యూ చదువుతున్న ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు ఆన్‌జాబ్ ట్రైనింగ్‌లో భాగంగా గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ప్రతి విభాగం పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ సరోజన మాట్లాడుతూ ఓపీల్యాబ్, ఫార్మసిస్టు, టీబీ, షుగర్ పరీక్షలతో పాటు మహిళలకు ప్రత్యేకంగా అందిస్తున్న సేవలు పూర్తి స్థాయిలో వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, స్టాఫ్ నర్సు స్వరూపరాణి, పాఠశాల ఉపాధ్యాయులు గొర్రె వివంచి, మురహరి మౌనిక, సిబ్బంది ఉన్నారు.

### శ్రీ అహోబిలం మఠం వేదికగా కోటి కుంకుమార్చన ప్రారంభం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:

శ్రీ అహోబిల మఠం వేదికగా గురువారం నుండి ఈనెల 24వ తేదీ వరకు తొమ్మిది రోజులపాటు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు కోటి కుంకుమార్చన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని శ్రీ అహోబిల మఠం వ్యవస్థాపకుడు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి తెలిపారు. ఈ కోటి కుంకుమార్చనలు ఈ నెల 24వ తేదీ వరకు జరుగునని తెలియజేశారు. పూజకు కావాల్సిన సామాన్లు అన్ని ఉచితంగానే ఇవ్వబడునని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని ఆకాంక్షించారు.

### కార్తీక మాస తొలి గురువారం అన్నదానంలో పాల్గొన్న 2500 మంది భక్తులు, స్వాములు

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లో ఉన్న శ్రీ సాయిబాబా వారి మందిరంలో కార్తీక మాసం తొలి గురువారం పురస్కరించుకొని బాబాకు ప్రత్యేక అభిషేకం అర్చనలు చేశారు. డాక్టర్ ఆర్.నాగేశ్వరరావు జ్ఞాపకార్థంగా వారి సతీమణి స్వర్ణకుమారి కార్తీక మాసం తొలి గురువారం పురస్కరించుకొని అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వాములు, భక్తులు సుమారుగా 2500 మంది బాబా వారి అన్నప్రసాదం స్వీకరించారు. నాగేశ్వరరావు కుమార్తె, అల్లుడు యలమర్తి లక్ష్మీ శ్రీనివాస్



ఆనంద్‌లకు ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అందజేశారు. వీరితో పాటు కోశాధికారి కుంచాల రమేష్, కమిటీ సభ్యులు ఉన్నారు.

### వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతా రామచం ద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహాత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం అర్చకస్వామి అమరవాది గోపాలకృష్ణమాచార్యులు కళ్యాణ తంతు ప్రారంభించారు.

### పంచాయతీ ఈవోకు భగవాన్‌దాస్ కాలనీ వాసుల వినతి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణం భగవాన్‌దాస్ కాలనీలోని వద్ద బజారు 2వ లైన్ అయినా మార్కెట్ వెళ్లే దారిలో నడవడానికి ఆ దారిలో చాలా ఇబ్బందిగా ఉందని, దారిలో నీళ్లు కూడా పారి నిల్వ ఉంటున్నాయని, ఈ యొక్క రోడ్డుని సిమెంట్ రోడ్డుగా మార్చి ఈ రోడ్డులో రెండు వీధి స్తంభాలు వేయవలసిందిగా కాలనీ వాసులు గ్రామపంచాయతీ ఈవోకు గురువారం వినతిపత్రం సమర్పించారు. కోరారు. దీనికి ఈఓ సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను తక్షణమే చేసిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చేగొండి శ్రీనివాసరావు, ఎంపీటీసీ కాక సుజాత, లక్ష్మి, కళావతి, హేరా, కుమార్, కల్కి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ ఇప్పుడు గుర్తొచ్చారా?

- మంత్రిగా ఉన్నప్పుడే ఎన్‌టిఆర్ విగ్రహం ఎందుకు పెట్టలేదు
- ఎన్నికల జిమ్మిక్కులను కమ్మ సామాజికవర్గం క్షుణ్ణంగా గమనిస్తుంది
- బీఆర్ఎస్ నాయకులు వాసిరెడ్డి అనిల్‌కుమార్

ఖమ్మం, ప్రభాతవార్త



గతంలో మంత్రిగా ఉన్నప్పుడు ఏనాడు ఎన్‌టిఆర్ ఊసే ఎత్తని ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వర రావుకు ఇప్పుడు ఎన్‌టిఆర్ గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ జిల్లా నాయ కులు, స్ట్రక్చర్ ఇంజనీర్స్ డెవలపర్స్ చైర్మన్ వాసిరెడ్డి అనిల్‌కుమార్ అన్నారు. లకారం ట్యాంక్‌బండ్‌న తన హయంలో జరిగిందని చెప్పుకుంటున్న తుమ్మల అదే సమయంలో అక్కడ ఎన్‌టిఆర్ బొమ్మ పెట్టాలన్న ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కమ్మ సామాజిక వర్గానికి దగ్గరయ్యేందుకు ఇప్పుడు ఎన్‌టిఆర్, చంద్రబాబుల జపం చేస్తున్నారని విమర్శిం చారు. గత పదేళ్లలో ఖమ్మంలో జరిగిన అభివృద్ధికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ రూపశిల్పిగా మారారని ఖమ్మం నగర చరిత్ర లో ఇంతటి అభివృద్ధిని ఏనాడు చూడలేదని అన్నారు. ఖమ్మం నియోజ కవర్గంలో కమ్మ సామాజికవర్గం పువ్వాడ అజయ్‌కుమార్‌కు దూర మవుతున్నట్లు ప్రత్య ర్థులు చేస్తు న్న ప్రచారాన్ని ఎవరూ నమ్మ బోరని అన్నారు. ఖమ్మం స్థానిక నేతగా తోటి సామాజిక వర్గానికి ఎల్లవేళలా అండగా ఉండే అజయ్ కుమార్‌ను కాదని పారాచూట్ నేతలను, ఎన్నికల సమయంలోనే కుల జపం చేసే నేతలను సదరు సామాజిక వర్గం నమ్మబోదని అన్నారు. మరో పదేళ్ళ పాటు తమ ప్రతినిధిగా అజయ్‌కుమార్‌ను ఎన్నుకోవడానికి ప్రజలంతా సన్నద్ధమవుతున్న వేళ జరుగుతున్న విష ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని పిలుపునిచ్చారు.


Format C -1

(For candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Courtin WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: GANDRA SATYANARAYANA RAO. H.No. 3-12, Budharam(V), Ghanpur (M) of Jayashankar Bhupalpalle Dist.

Name of political party: INDIAN NATIONAL CONGRESS.

Name of Election: LEGISLATIVE ASSEMBLY OF TELANGANA STATE.

*Name of Constituency: 108 - Bhupalpalle .

I GANDRA SATYANARAYANA RAO (name of candidate), a candidate for the above mentioned election; declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | (A) Pending Criminal cases | | (B) Details about cases of conviction for criminal offences | | |
|---|---|---|---|---|---|
| | Name of Court, Case No.& status of the case(s) | Sections of the Acts concerned & brief Description of offence(s) | Name of Court & date(s)of order(s) | Description of offence(s)& Punishment imposed | Maximum Punishment Imposed. |
| 1 | FIR No.54/2023 PS Shayampet, Warangal. | U/S 294B, 504, 505 IPC | NIL | NIL | NIL |
| 2 | FIR No.40/2023 PS Mogullapally, Bhupalpally(Dist.) | U/S 504, 505(2) IPC | NIL | NIL | NIL |
| 3 | FIR No.99/2023 PS Bhupalplly, Bhupalpally(Dist.) | U/S 504, 505 (2) IPC | NIL | NIL | NIL |
| 4 | FIR No.306/2018 PS Regonda, Bhupalpally(Dist.) | U/S 341, 353, 504, 171E, 188 IPC | NIL | NIL | NIL |
| 5 | FIR No.427/2018 PS Bhupalplly, Bhupalpally(Dist.) | U/S 341 , 188 IPC | NIL | NIL | NIL |

Sd/-GANDRA SATYA-NARAYANA RAo INC - CAN-DIDATE108-BHUPALAPALLI

# ప్రభుత్వ పాఠశాలలో ప్రకృతి పాత్రపై ఉపన్యాసం

**-విజేత సౌజన్యకు అభినందన వెల్లువ**



**మహముత్తారం, నవంబర్ 16, ప్రభాతవార్త**

గాంధీ గ్లోబల్ ట్రస్ట్ ఫోరం ఆధ్వర్యంలో మహముత్తారం జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు మండల స్థాయిలో 'మానవుని జీవన విధానంలో ప్రకృతి పాత్ర' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిపినట్లు తెలిపారు. సమాజంలో ప్రకృతి యొక్క ప్రాముఖ్యత, ప్రకృతి జీవన విధానాన్ని పాటిస్తూ ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా జాగ్రత్త పడాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో ఉపన్యాస పోటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ములుగుపల్లికి చెందిన విద్యార్థి చిర్ర సౌజన్య విజేతగా నిలువగా జిల్లా స్థాయిలో మూడవ బహుమతి అభించింది. సౌజన్య ప్రశంస పత్రము, షీల్డ్, రూ.1000నగదు బహుమతిని గెలిపొందిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సంజీవరెడ్డి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సదానందం తెలిపారు. కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు భోజ్యా, ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, బాలరాజు, సంతోష్, రమేష్, పున్నం, వెంకటేష్‌లు సౌజన్యను అభినందించారు. మహముత్తారం సోషల్ స్టడీస్ మండల కో-ఆర్డినేటర్ చైతన్య, ప్రకాష్, సదానందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-మహముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు**




**మహముత్తారం, నవంబర్ 16, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ సిఈఓ, స్వీప్ నోడల్ అధికారి యల్.విజయలక్ష్మి ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, బిఎల్ఓలు, ఏఎన్ఎంలు, ఆశాలు ఓటర్లకు తమ ఓటు ఉన్నది లేనిది ఓటర్ జాబితాలో, ఆన్‌లైన్‌లో చూసి చెప్పడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఈసందర్భంగా యంపిడిఓ పెద్ది ఆంజనేయులు ములుగుపల్లి, పోలారం గ్రామాలను సందర్శించి మాట్లాడారు. ఈనెల 30వ తేదీన జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ఓటర్లకు వివరించారు. ఈకార్యక్రమంలో ములుగుపల్లి, పోలారం పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీ, సంపత్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

**-కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్**

**-చింతకానిలో గ్రామ ప్రజలకు అవగాహన**



**కాటారం, నవంబర్ 16, ప్రభాతవార్త**

ప్రశాంత వాతావరణంలో రానున్న సార్వత్రిక ఎన్నికలను జరుపుకోవాలని కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ తెలిపారు. గురువారం మండలంలోని చింతకాని గ్రామంలో ప్రజలతో మమేకమై మాట్లాడారు. ఎన్నికల వేళ ప్రతి ఒక్కరూ వివాదస్పదంగా మారకూడదని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో వారితో పాటు పి.ఎస్ఐ ప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురం పోలింగ్ చిట్టీల పంపిణీ

**ఎల్‌బిఓలు త్వరగా పంపిణీ పూర్తి చేయాలి**



**మంగపేట నవంబర్16, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని కమలాపురంలో ఎన్నికల పోలింగ్ చిట్టీలను పంపిణీ కార్యక్రమాన్ని కమలాపురం గ్రామ కార్యదర్శి జంపాల అరుణ్ ప్రారంభించారు గ్రామంలోని ఒరిస్సా కాలనీ, టీడీపీ కాలనీలో పోలింగ్ చిట్టీలకు ఇంటింటికీ వెళ్ళి అందించారు.

ఈసందర్భంగా అరుణ్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన ఎన్నికలు జరగనుండటంతో ఎన్నికల అధికారుల నుండి పోలింగ్ చిట్టీలను రావడంతో ఓటర్లకు పోలింగ్ చిట్టీలను అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మిగతా బీఎల్ఓలు కూడా పోలింగ్ చిట్టీలను త్వరగా పంపిణీ చేయాలన్నారు. పోలింగ్ చిట్టీలను ఓటర్లకు అందించడం వల్ల పోలింగ్ బూతులను ఈజీగా గుర్తించడం జరుగుతుందని వారు నేరుగా పోలింగ్ కేంద్రాలకు వెళ్ళి ఓటు వేయవచ్చని ఆయన పేర్కొన్నారు.




## ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**



**మల్హర్‌రావు, నవంబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని మల్లంపల్లి గ్రామంలో పోలింగ్ కేంద్రాలను కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వాడుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుడదని, ఎలాంటి గొడవలు చేయకుండా, శాంతి భద్రతలకు ఆటంకం కలుగకుండా ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఏదైనా గొడవలు జరిగినట్లయితే పోలీసులు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభ



**మల్హర్‌రావు, నవంబర్ 16, ప్రభాతవార్త**

కాటారం మార్కెట్ కమిటీ పరిధిలో గల కొండంపేట గ్రామంలోని రుద్ర జిన్నింగ్ మిల్లులో గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. రైతులు పండించిన పత్తిని ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ.7020కు సీసీఐ కొనుగోలు చేస్తుందని తెలిపారు. దళారులను నమ్మి తక్కువ ధరకు పత్తిని విక్రయించ వద్దని సూచించారు. పత్తి సీసీఐకి అమ్మదల్చిన రైతులు ముందుగా కొనుగోలు కేంద్రానికి ఆధార్ కార్డుతో వచ్చి నమోదు చేసుకోగలరని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, సీసీఐ సెంటర్ ఇంచార్జ్ అభయ్ ప్రతాప్ సింగ్, మిల్లు యజమాని సాగర్ రెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ సెక్రటరీ ఎండి లా షరీఫ్, సిబ్బంది పంతకాని మల్లిఖార్జున్, సత్యం, సలీం, రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పర్వతగిరి, నవంబర్ 16, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో గురువారం పిఏసిఎస్ పర్వతగిరి సంఘం పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం సీఈఓ సిహెచ్.సురేష్ చేతుల మీదుగా ప్రారంభించినైనది.సీకే తండా, మూడు తండా, ముంజలకుంట తండ, బూరుగు మల్ల మరియు పెద్దతండ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# గులాబీ దారిలో ఇతర పార్టీ నేతలు

**-బిఆర్ఎస్ బాధపుడుతున్న ఇతర పార్టీల నేతలు**

**-పరకాల అసెంబ్లీలో ప్రచారం జోరు పెంచిన బిఆర్ఎస్**



(పరకాల- ప్రభాతవార్త)

గులాబీ శ్రేణులు జోష్ మీద ఉన్నారు.ఇతర పార్టీల నేతలు,కేడర్ బిఆర్ఎస్ బాట పడుతుండడంతో పరకాల అసెంబ్లీ స్థానం తమ ఖాతాలో చేరిందని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సూచనలు సలహాలతో నేతలు, కేడర్ ప్రచారాన్ని కదం తొక్కిస్తున్నారు.గత వారం రోజులుగా పల్లె నుంచి పట్టణం వరకు ప్రచార జోరు పెరిగింది.

**కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిక..**

పరకాల నియోజకవర్గంలోని సంగెం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల గంగాధర్ రావు, పోశాల సదానందం ఆ పార్టీకి రాజీనామా చేసి గురువారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నీటిలో మునిగే నావ అని ఆ పార్టీని ఎవరు కూడా విశ్వసించే పరిస్థితిలో లేరని అన్నారు.నాలుగు రోజుల్లో పరకాలలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుందని అన్నారు.పార్టీపై,నాపై నమ్మకంతో పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటామని,సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.

**కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో చేరిన యువత..**

పరకాల నియోజకవర్గంలోని పరకాల పట్టణంలోని వీరా యూత్ అసోసియేషన్ 50 మంది సభ్యులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ఆలోచిస్తున్నారని,వారు బిఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారని,పరకాలలో బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని అన్నారు.

**తెలంగాణ విద్యార్థి సేన బిఆర్ఎస్‌లో చేరిక..**

పరకాల నియోజకవర్గంలోని తెలంగాణ విద్యార్థి సేన 200 మంది నాయకులు పరకాల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యార్థి విభాగంకు ప్రత్యేక స్థానం కల్పించారని, బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎంతో మంది విద్యార్థి విభాగం నాయకులను ప్రజాప్రతినిధులను చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యుగేందర్, సతీష్, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే

**వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కెఆర్ నాగరాజు**

**ఆయా గ్రామాల్లో జోరుగా ప్రచారం..**

**చేరికలు**

**డప్పు దరువు నడుమ కార్యకర్తలతో చిందులేసిన నాగరాజు**

హసన్‌పర్తి,ప్రభాతవార్త

రాబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని వర్ధన్న పేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కెఆర్ నాగరాజు అన్నారు.గురువారం మండలంలోని కొత్తపల్లి,మల్లారెడ్డిపల్లి,అర్వపల్లి,బుచ్చయ్యపల్లి,ప ారిచంద్రనాయక్ తండ గ్రామాలో ఎన్నికల ప్రచారం లో భాగంగా పర్యటించారు.ముందుగా డప్పుచప్పుళ్ల నడుమ మహిళల కోలాటాలతో ఆయనకి స్వాగతంపలికారు.డప్పుకళాకారుల దరువు మధ్య కార్యకర్తలతో కలిసి నాగరాజు చిందులేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కెఆర్ నాగరాజు మాట్లాడారు. నీళ్ళు, నిధులు, నియామకాలు పేరుతో సాధి ంచుకున్న తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు నిరాశే ఎదు రైందని విమర్శించారు.ఎన్నికల సమయంలో హామీల వర్షం కురిపించి వాటిని అమలు పర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికే రాజకీయాల్లో అడుగు పెట్టాను తప్ప ఆస్తులుసంపాదించుకోవడానికి కాదన్నారు.రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న అరూరి రమేష్ తన స్వలాభాలకు ఇచ్చిన ప్రాధాన్యత నియోజకవర్గ అభివృద్ధిపై లేదని ధ్వజమెత్తారు. తనను ఆదరించి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అధికారంలోకి రాగానే పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నాయక త్వంలో తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ఆయా గ్రామాల్లో వివిధ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరగా వారికి కెఆర్ నాగరాజు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.కార్యక్రమంలో



జిల్లా,మండల నాయకులు ,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఐనవోలులో..**

ఐనవోలు మండలంలోని నందనం గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కెఆర్ నాగరాజు గెలుపు కోసం మండల పార్టీఅధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకాలను ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మి, నాయకులు యాకర సాంబయ్య, జెట్ట బోయిన రాజు,ఏలియా,మండల సత్యం,ఆరెల్లి రాము, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జంపింగ్ జపాంగ్

**-రోజుకో పార్టీ మారుస్తున్న నాయకులు**

**-పార్టీ ఫిరాయింపులకు ప్యాకేజీ సమర్పించుకుంటున్న నేతలు**

(పరకాల- ప్రభాతవార్త)

నమ్మిన సిద్ధాంతాలు..రాజకీయ విలువలు.. ఆత్మాభిమానంతో కూడుకున్న దృక్పథాన్ని రాజకీయ నాయకులు వదిలేస్తున్నారు. స్వలాభం,అధికారం,డబ్బే పరమావధిగా పార్టీలు మార్చుతూ తమ వ్యక్తిగత విలువలను దిగజార్చుకుంటున్నారు.కప్పల తక్కెడను మరిపిస్తూ రోజుకొక పార్టీలోకి జంప్ అవుతున్నారు.సార్వత్రిక ఎన్నికల సమయంలో పార్టీ ఫిరాయింపులు కొనసాగుతున్నాయి.నెల రోజుల వ్యవధిలో సుమారు మూడు నుంచి ఐదు వేల మంది పార్టీలు మార్చారు.సేవా దృక్పథంతో రాజకీయాల్లోఉన్నామంటూనే అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ మార్చాలని ఏనాడు ఆలోచన చేయని నాయకులు ఎన్నికల నేపథ్యంలో వ్యక్తిగత లబ్ధికే పెద్దపీట వేస్తూ పార్టీలను ఫిరాయిస్తున్నారు.సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పార్టీలు మార్చుతున్న నాయకులకు తెలంగాణ నినాదం ఒక కారణంగా మారింది.తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడిన రోజుల్లో,తెలంగాణ ఉద్యమకారులు రాష్ట్ర ఏర్పాటు కాంక్షను తమ శరీరాన్ని కాల్చుకొని ఆత్మబలిదానం చేసిన సందార్భల్లో సమైక్యవాద పార్టీలను వీడాలని,పార్టీ మార్చాలని ఆలోచన కూడా చేయని పలువురు నాయకులు ప్రస్తుతం తెలంగాణ నినాదాన్ని భుజాన వేసుకొని పార్టీలు ఫిరాయిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీల పాత్ర పోషించిన ఉద్యమ పార్టీ అయిన బిఆర్ఎస్‌లో చేరుతుంటే నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలపడం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరామని మరి కొందరు అంటున్నారు.ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చేసిన పార్టీ కోసం పార్టీలు మారుస్తున్నామని నాయకులు ప్రకటించినా ప్రజలు వాస్తవ పరిస్థితులను నమ్మే పరిస్థితుల్లో మాత్రం లేరు.మరికొందరు నాయకులైతే పొద్దున ఒక పార్టీలో,మధ్యాహ్నం ఒక పార్టీలో,రాత్రికి ఒక పార్టీలో తిరుగుతూ హల్ చల్ చేస్తున్నారు. పట్టణాల్లో గ్రామాల్లో నాయకులు చెప్పిన వారికే ఓటు వేయాలనే పరిస్థితులు కనిపించవు కాని నాయకులను తమ పార్టీలో చేర్చుకుంటే గ్రామాల్లో ఇక చర్చ ప్రారంభమవుతుందన్న ఆలోచనతో పలు పార్టీల నాయకులు ఇలా కప్పదాట్లు వేస్తున్న నాయకులకు ప్యాకేజీలు సమర్పించుకుంటున్నారు.డబ్బులు,పదవులు ఎరవేసుకుంటూ ఆపరేషన్ ఆకర్ష్ నిర్వహిస్తున్నారు. దీంతో ప్రధాన పార్టీల్లో రోజు వందల సంఖ్యలో నాయకులు చేరుతున్నట్లు ఆయా పార్టీల నాయకులు ప్రకటించుకుంటు న్నారు.ప్రాంత అభివృద్ధిని గాలికి వదిలేసి వ్యక్తిగత లబ్ధి కోసమే పార్టీలు మారుస్తున్న నాయకుల తీరును ప్రజలు ఒక కంట కనిపెడుతూనే ఉన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత బలమైన ఆయుధమైన ఓటుతో ఇలాంటి నాయకులకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్దమవుతున్నారు.




# అవయవ దానం సామాజిక బాధ్యత

**-60వ డివిజన్ కార్పొరేటర్ అభినవ్ భాస్కర్**




ప్రభాతవార్త- సుబేదారి:

అవయవ దానం సామాజిక బాధ్యతని 60వ డివిజన్ కార్పొరేటర్ అభినవ భాస్కర్ అన్నారు. బుదవారం హనుమకొం కాళోజి సెంటర్ సమీపంలో ఉన్న యశోద హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కిడ్నీడతో బాధపడే రోగులు డయాలసిస్ చేసుకునే బదులు కిడ్నీ మార్పిడి చేసుకోవడం శ్రేష్టమని ఆయన సూచించారు. అవయమ దానం మానవ జన్మలో అతి పుణ్యమైన దానంగా ఆయన అభివర్ణిఇంచారు. బ్రతికిన వ్యక్తులే కాక చనిపోయిన వ్యక్తుల నుండి కూడా అవసరమయ్యే అవయవాలు ఇతర వ్యక్తులకు ఉపయోగపడే విధంగా ఉంటుందన్నారు. డయాలసిస్ పేరుతో వేల రూపాయలు ఖర్చు చేసే కంటే కుటుంబ సభ్యుల్లో కానీ ఇతర వ్యక్తుల్లో ఎవరైనా దాతలు కిడ్నీ దానం చేస్తే సదరు వ్యక్తికి మరో జన్మను ఇచ్చిన వారమవతూమని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని డయాలసిస్ బాధితుడు కిడ్నీ మార్పిడి బాధితులతో పాటు గుండె జబ్బుల భారిన పడిన బాధితులకు చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ వందల మంది రోగులకు సీఎం రిలీఫ్‌ఫండ్ నుండి ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. నెఫ్రాలజిస్ట్ డాక్టర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ బీపీ, షుగర్ ఉన్న పేషెంట్లు ప్రతి మూడు నెలలకు ఒకసారి టెస్టులు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డా.దశరథ్ అంజనేయులు, మార్కెట్ విభాగం తదితరులు పాల్గొన్నారు.

## ఇక హోరే..

# ముగిసిన నామినేషన్ ఉపసంహరణ

**చివరి రోజు ఉపసంహరించకున్న 8 మంది**

**పరకాల బరిలో 28 మంది అభ్యర్థులు**




పరకాల, ప్రభాతవార్త:

శాసనసభ ఎన్నికల నేపద్యంలో భాగంగా కొనసాగిన నామినేషన్ ఉపసంహరణ ఘట్టం బుదవారంతో ముగిసింది. పరకాల అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి నామినేషన్లు ధాఖలు చేసిన అభ్యర్థుల్లో 8 మంది చివరి రోజు తమ నామినేషన్ దాఖలు చేయగా అందులో పత్రాలు సరిగా లేని ఐదుగురి నామినేషన్‌లు స్క్రూటినీలో తిరస్కరణకు గురయ్యాయి. బుదవారం 8 మంది అభ్యర్థులు తమ నామినేషన్‌లను రిటర్నింగ్ అధికారి వద్ద ఉపసంహరించుకున్నారు.బరిలో 28 మంది అభ్యర్థులు మిగిలిన తరుణంలో అభ్యర్థులు గుర్తులు కెటాయించారు.డిసెంబర్ 3న ఎన్నికలు నిర్వహించనున్న నేపద్యంలో ఇప్పటి నుంచి ఈ నెల 28 సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థులు ప్రచారం చేసుకోవచ్చని రిట ర్నింగ్ అధికారి శ్రీనివాస్ స్పష్టం చేశారు.ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 19 గంటల వరకు ప్రచారం చేయాల్సి ఉంటుందన్నారు.

# రాజకీయ పార్టీలతో ఎన్నికల పరిశీలకుల సమావేశం

**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణలో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలో వివిధ పార్టీల ఉపసంహారణ అనంతరం పోటీ చేయుచున్న వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు మరియు, వారి ఏజెంట్స్ తో ఎన్నికల ఖర్చుల పరిశీలకులు అమీత్, ప్రతాప్‌సింగ్, ఐఆర్ఎస్, సాధారణ ఎన్నికల పరిశీలకులు షణ్ముగరాజన్, ఐఆర్ఎస్, పోలీసుల పరిశీలకులు, రాజేష్‌కుమార్, ఐపీఎస్‌లు, నర్సంపేట రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో గురువారం నర్సంపేట రిటర్నింగ్ అధికారి కే.కృష్ణవేణి అధ్యక్షతన పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నిర్వాహణ, నియమావళిపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో పొలిటికల్ పార్టీ అభ్యర్థులు సివిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు సువిధ యాప్ ద్వారా ఎన్నికల అనుమతులు ఎలా చేయాలి అనే విషయాలను ఈ సమీక్షలో వివిధ పార్టీల ప్రతినిధులకు, ఏజెంట్లకు వివరించడం జరిగింది. పొలిటికల్ పార్టీలు ప్రతి అభ్యర్థి ఎన్నికల పరిశీలకులు నిర్దేశించిన తేదిలలో అనగా నవంబర్ 18, 22, 27 లందు వారు ఖాతాలను పరిశీలించుటకు గాను ఏ, బి, సీ మూడు రిజిస్టర్లను ఒరిజనల్ రశీదులు, ఒక జత జిరాక్స్ ప్రతులతో పరిశీలకులు నిర్దేశించిన తేదిలలో ఉదయం 10.30గంటలకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హాజరు కావాలని ఈ సమావేశం ద్వారా తెలియపరిచారు. ఈ సమావేశంలో



ఏఆర్వో విశ్వప్రసాద్, జిల్లా ఎన్నికల వ్యవసాయ పరిశీలకులు సంజీవరెడ్డి, జడ్పీసీఈవో రాంరెడ్డి, సహాయ ఖర్చుల అధికారి శ్రీనివాస్, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా అవగాహన కల్పించాలి

**దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట రమణ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి ఇబ్బంది పడకుండా దగ్గరలో ఉన్న దావఖానను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో గర్భిణీస్త్రీల నమోదు



చేయాలన్నారు. వంద శాతం చిన్నపిల్లలకు పల్స్ పోలియో చుక్కలు పడేవిధంగా చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, పారితోషికం, మందులు, ప్రభుత్వం అందిస్తుందన్నారు. నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తుందన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కిరణ్‌రాజ్, హెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, సీహెచ్‌వో సలోమి, మంజుల పాల్గొన్నారు.

## పీజీతండా గ్రామ పంచాయతీ రికార్డుల పరిశీలన




**దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని పీజీతండా గ్రామపంచాయతీ రికార్డులను జిల్లా పంచాయతీ అధికారి కల్పన గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ రికార్డులను పూర్తి స్థాయిలో రాయాలన్నారు. డ్రైనేజి పల్లె ప్రకృతి వనం, వర్మికంపోస్టునును పరిశీలించారు. రైతులకు భూసారం పెంపుకోసం వర్మికంపోస్టును వాడాలన్నారు. డ్రైనేజీ కాల్వను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సిబ్బంది పారిశుద్ధ్య పనులపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం సిబ్బంది రిజిస్టర్లను పరిశీలించారు. గ్రామాల్లో ఇంటిపన్నులు, ఇంటి నల్లా పన్నులు వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నర్సంపేట బరిలో 16మంది అభ్యర్థులు

**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**

రాభోయే శాసన సభ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుండి 16 మంది అభ్యర్థులు భరిలో నిలిచారు. నామినేషన్ల అనంతరం పరిశీలన ఉపసంహరణల తర్వాత 16మంది అభ్యర్థులు పోటీలో మిగిలారు. వీరిలో భారతీయ జనతా పార్టీ తరుపున కంబంపాటి ప్రతాప్, బిఎస్‌పి పార్టీ తరుపున గుండాల మదన్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ తరుపున దొంతిమాధవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ తరుపున పెద్ది సుదర్శన్‌రెడ్డి, జనశంకరావం పార్టీ తరుపున ఆరెల్లి లత, అలియన్స్ ఆఫ్ డెమోక్రసీ రాఫార్మ్‌పార్టీ తరుపున గోనె యువరాజు, ధర్మసమాజ్ పార్టీ తరుపున బానోతు శ్రీనివాస్, యుగతులసి తరుపున గుండెబోయిన రమేష్, ఎంసిపిఐయు పార్టీ తరుపున పెద్దారపు రమేష్, భారత చైతన్య యువజన పార్టీ తరుపున గుండ్రాతి వీరస్వామిలు భరిలో నిలువగా స్వతంత్రులుగా ఇమ్మడి చిన్నికృష్ణయాదవ్, పెంచాల శ్రీనివాస్, మొగిళి ప్రతాప్‌రెడ్డి, బానోతు ప్రేమ్‌లాల, పాశబోయిన శ్రీనివాస్‌యాదవ్, మొగిళిచర్ల సందీప్‌లు నిలిచారు వీరికి ఎన్నికల అధికారులు గుర్తులను కేటాయించారు.

## రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలల్లో బిఆర్ఎస్ బిజెపిలను ఓడించండి



**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**

రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిలెను ఓడించాలని రిటైర్డ్ ఐఎఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళీసర్, హైకోర్టు జస్టిస్ చంద్రమకుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య యాత్రను రాష్ట్ర వ్యాప్తంగా జరుగు బస్సు జాతాల్లో భాగంగా నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్ గెస్ట్ హౌస్ సెంటర్‌లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగు హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సమిష్టి పోరాటాలు త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ కేసిఆర్ ప్రభుత్వం ప్రజల సమిష్టి ప్రయోజనాలను, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ ఆకాంక్షలను పూర్తిగా తుంగలలో తొక్కింది. నాటి తెలంగాణ ఉద్యమ లక్ష్యం, ప్రజల ఆకాంక్షల నేపథ్యంలో నేటి తెలంగాణ పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ ప్రజల ఉద్యమ ఆకాంక్షలకు బిఆర్ఎస్ పరిపాలనలో అంతులేని విద్రోహం జరిగిందన్నారు. కేంద్రంలో మోడి బిజెపి నియంత విధానాలను, బిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ ఆధునిక రాచరిక అవినీతి పరిపాలనను తెలంగాణ ప్రజలు కలిసికట్టుగా తరస్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా దృఢంగా నిలబడి జరగభోయే ఎన్నికలలో టిఆర్ఎస్ బిజెపిలను ఓడించి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫేసర్ వినయకర్‌రెడ్డి, హన్మేష్, పద్మజ, శంకర్, మోడెం మల్లేషం, పైడి స్వరూప, నిర్మల, సంధ్య, సౌజన్య, రాములు, గౌస్, మోడెమ్, శ్రీలత, ఈరెల్లి రాంచందర్, కొత్తపల్లి రవి, నర్సింహరావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## పెద్దికి మద్దతుగా ఎన్ఆర్ఐ ప్రచారం



**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలో ఎన్ఆర్ఐ బిఆర్ఎస్ నాయకలు శానబోయిన రాజ్‌కుమార్, పిన్నా భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ ఫిల్మ్‌డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ యూకే వ్యవస్థాపక అధ్యక్షులు అనీల్ కుర్మాచలం, ఎన్ఆర్ఐ యూఎస్ఏ అడ్వైజరీ బోర్డు చైర్మన్ తన్నీరు మహేష్‌లు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖండంతరాలు దాటినా మేము తెలంగాణ ప్రాంత బిడ్డలమని, ఈ ప్రాంత అస్తిత్వాన్ని కాపాడే ఏకైక నాయకత్వం కేసిఆర్ ప్రజల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా కేసిఆర్ పరిపాలన సాగించారు. దేశంలోనే తెలంగాణ నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. రాష్ట్రం బాగుండాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. కేసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అన్నారు. నర్సంపేటలో పెద్ది అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ బిఆర్ఎస్ యూకే ఉపాధ్యక్షులు నవీన్‌రెడ్డి, ఎన్నారై బిఆర్ఎస్ యూఎస్ఎస్ పిన్నా భాస్కర్, బిందులత,, ఎన్నారై బిఆర్ఎస్ యూకే కడుదుల రత్నాకర్, గొట్టెముక్కుల సతీష్‌రెడ్డి, మధుయాదవ్, శానబోయిన రాజ్‌కుమార్, బిఆర్ఎస్ ఆస్ట్రేలియా కోరబోయిన విజయ్, సాంబరాజు, విజేందర్, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 23వ మండల పూజ మహోత్సవ మహాన్నదానాలు ప్రారంభం

**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**



పట్టణంలోని ధర్మశాస్త్ర అయ్యప్పదేవాలయ ప్రాంగణంలో ఆలయసేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ్‌శంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజా మహోత్సవ మహాఅన్నదానాలు ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కీర్తిశేషులు రామాంజనేయులు గుప్తా ఆశీస్సులతో అయ్యప్ప దేవాలయంలో ఇలాంటి సేవలు అందించే అదృష్టం అయ్యప్ప భక్తులు, స్థల దాతలు మహారాజ పోషకులు, రాజపోషకులు అన్నదాతలు నిత్య పూజ దాతలు, మాలదర స్వాములు ప్రోత్సాహమే సహకరించలని కోరుతూ రాష్ట్ర జిల్లా, డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారిచ్చే మహాన్నదాన మొదటి రోజు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం ఈశ్వరయ్య, మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, తోట సంపత్‌కుమార్, గోనెల రవీందర్, తక్కల్లపల్లి యుగేందర్‌రావు, దేవుని అంజయ్య, ఇరుకు కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## 25న హన్మకొండ నుండి అరుణాచలగిరికి ప్రత్యేక బస్సు

**– నర్సంపేట డీఎం ప్రసూనలక్ష్మి**

**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**

తమిళనాడు రాష్ట్రంలో అరుణాచలగిరి కార్తీక పౌర్ణమి సందర్భంగా వరంగల్ ప్రాంతీయ అధికారి జే.శ్రీలత ప్రత్యేక ఆర్టీసి సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసినట్లు నర్సంపేట డిపో మేనేజర్ కే.ప్రసూనలక్ష్మి గురువారం తెలిపారు. సర్వీస్ నెంబర్ 92222 గల సూపర్ లగ్జరీ బస్సు ఈ నెల 25న రాత్రి 8గంటలకు హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి నవంబర్ 26న ఉదయం ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోకి విఘ్నేశ్వరుని దర్శనము, మధ్యాహ్నం నెల్లూరులోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి దర్శనం, అనంతరం రాత్రి అరుణాచలం చేరుకుంటుందని ఆమె తెలిపారు. అక్కడ దర్శనం అనంతరం హన్మకొండకు చేరుకుంటుందన్నారు. పూర్తి సమాచారం కోసం 9959226047, 7382855492 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# ములుగులో ఐటి కంపెనీ ఏర్పాటుకు కృషిచేస్తా

**ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ఏర్పాటు ద్వారా జిల్లాలో యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తా**

**బిఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి**



**ములుగు, నవంబర్ 15, ప్రభాతవార్త :**
ములుగు జిల్లాలో సాఫ్ట్‌వేర్ కంపెనీ ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో సాంకేతిక విద్యను అభ్యసించిన విద్యార్థులకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. గోవిందరావుపేట మండలంలోని ఫ్రూట్ ఫాం, సోమలగడ్డ, రంగాపూర్, బాలాజీ నగర్, చంద్రి గూడెం, పాపయ్యపల్లె, గాంధీనగర్, కోటగడ్డ, రాఘవపట్నం, ఇప్పలగడ్డ, మొద్దులగూడెం తదితర గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ ములుగు జిల్లాలోని యువత, మహిళలకు ఉపాధి కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు చేస్తానమని హామీ ఇచ్చారు. 20 ఏళ్లుగా ఈ ప్రాంతానికి సీతక్క చేసింది ఏమీ లేదని, సోషల్ మీడియాలో గుత్తికోయల జీవన స్థితిగతులు వివరిస్తూ ప్రచారం చేస్తూ వివిధ సంస్థల నుండి నిధులు పొందినట్లు ఆరోపించారు. ఆ డబ్బును దుర్వినియోగం చేసి, ఈ ఎన్నికల్లో ఖర్చు చేస్తుందని పేర్కొన్నారు, ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని, ములుగు జిల్లాలో అభివృద్ధికి అడ్డుకట్టగా నిలిచిన కాంగ్రేస్ పార్టీని ఓడించి అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఎన్నికల గ్యారంటీల పేరుతో కాంగ్రేస్ పార్టీ నేతలు ఓట్ల కోసం వస్తున్నారని, 3 గంటలు మాత్రమే కరంటు చాలనే వారిని నిలదీయాలని సూచించారు. గతంలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం సౌభాగ్య లక్ష్మి కింద ప్రతి ఇంటికి రూ. 3 వేలు ఇచ్చేందుకు నిర్ణయించినట్లు ఆమె వెల్లడించారు. అసైన్డ్ భూములకు పట్టాలు, భూమిపై పూర్తి హక్కు కల్పించడంతో పాటు, ఈ ఏరియాలోని గిరిజనేతరులకు పోడు పట్టాలందించేందుకు కృషి చేస్తానని అన్నారు. దివంగత మంత్రి చందూలాల్ తనయుడు ధరంసింగ్ మాట్లాడుతూ తమ నాన్న చనిపోయేంత వరకు బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని, తన అన్న ప్రహ్లాద్ పార్టీకి మోసం చేసి, తన స్వార్థం కోసం బిజెపి నుండి పోటీ చేస్తున్నారని తెలిపారు. చందూలాల్ ఆశయ సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇస్తామని అన్నారు. ఈ ప్రచారంలో గోవిందరావుపేట మండల ఎన్నికల ఇంచార్జీ సాంబారి సమ్మారావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధ్వానంగా ఆశ్రమ స్కూళ్ల నిర్వహణ..?

**-పౌష్టికాహారాన్ని పట్టించుకోని నిర్వహకులు -వర్కర్‌లు పెట్టిందే తిని ఆకలి తీర్చుకుంటున్న విద్యార్థులు -పత్రికల్లో వచ్చినా పట్టించుకోని ఐటిడిఏ -ఏనాడైనా ఆశ్రమ స్కూళ్ళను సందర్శించారా ..? -ప్రశ్నిస్తున్న ప్రజాప్రతినిధులు**





**మేడారం, ప్రభాతవార్త :**
ఏజెన్సీలో నడుస్తున్న ఆశ్రమ స్కూళ్ళు అధ్వానంగా మారాయని ఆరోపణలు వస్తున్నాయి. ఆదివాసీ విద్యార్థులు బాగుపడేందుకు ఏర్పాటు చేసిన ఆశ్రమ స్కూళ్ళ నిర్వహణ ఏ మాత్రం బాగుపడడం లేదని విమర్శలు వస్తున్నాయి. మారుమూల గ్రామాల నుండి వచ్చి ఆశ్రమ స్కూళ్ళలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన తిండిపెట్టి మెరుగైన వైద్యం అందించి చక్కటి విద్యాభోధన చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలను మంజూరు చేస్తుంది. ఏటూరునాగారంలోని ఐటిడిఏ ద్వారా దీని పరిధిలో పనిచేస్తున్నా ప్రతి మండలంలోని ఆశ్రమ హై స్కూళ్ళకు విద్యార్థుల కోసం నాణ్యమైన వంట సరుకులను పంపిస్తున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఎదిగేందుకు రుచికరమైన భోజనం వండిపెట్టాల్సిన బాధ్యత నిర్వహకులపై ఉందంటున్నారు. కానీ నిర్వహకులు మాత్రం పట్టి పట్టనట్లుగా వంట వర్కర్లపైనే వదిలేసి వీళ్ల పని వీళ్ళు చూసుకుంటున్నారు. ఉదాహరణకు తాడ్వాయి మండలంలోని బయ్యక్కపేట ఆశ్రమ స్కూళ్ళలో హెచ్.ఎం, వార్డెన్ నాలుగు రోజులుగా రాకపోవడంతో వంటవర్కర్‌లే భోజనం సమకూర్చారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు మధ్యాహ్నం 12 గంటల సమయంలో వంట షెడ్డు వద్దకు వెళ్ళగా విద్యార్థులు నీళ్ళ చారుతోనే భోజనం తింటున్నారు. ఇదేమిటని అడిగితే కూర అయిపోయిందని హెడ్మాష్టర్ చెప్పిన వరకే తాము పెడుతున్నామని గ్రామస్తులకు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ఈ విషయం ఐటిడిఏ విద్యావిభాగం అధికారులకు తెలిసింది. ఏ మాత్రం స్పందించలేదు. ఇదిలా ఉండగా మిగతా కొన్ని స్కూళ్ళలో సైతం నాణ్యమైన భోజనం పెట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఆశ్రమ స్కూళ్ళే కాకుండా గిరిజన హస్టల్స్‌ను సైతం అదే బాటలో నడుస్తూ పిల్లలు తినే ఆహారాన్ని పట్టించుకోవడం లేదు. సరైన విద్యాబోధన కూడా అరకొరగానే నడిపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి లేదా ఐటిడిఏ పీవో ఆశ్రమ స్కూల్‌లను సందర్శించినట్లు అయితే విద్యార్థులకు పెట్టే ఆహారం ఏ విధంగా ఉందో తెలుస్తుందంటున్నారు. మండల కేంద్రంలో ఉన్న కొన్ని స్కూళ్ళు మాత్రమే ఈ విధంగా నడుస్తే అడవిలో నడుస్తున్న కాల్వపెల్లి, పోచాపురం, కొడిశెల, కాటాపురం, ఈ స్కూళ్ళ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో తెలుస్తుందంటున్నారు. మిగతా మండలాలలో సైతం విద్యార్థులు తినే తిండి రుచికరంగా పెట్టట్లేదని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి.

# వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో బీర్సా ముండా జయంతి వేడుకలు



**మంగపేట రూరల్,ప్రభాతవార్త:**
వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం ములుగు జిల్లా మంగపేట మండలంలో కోమటిపల్లి, వాగోడ్డుగూడెంలో భగవాన్ బీర్సా ముండా జయంతి వేడుకలకు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన అధికారులు ప్రాంత సంఘటన మంత్రి వేముక ఆంజనేయులు, జిల్లా సంఘటన మంత్రి నూనె రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రాంత సంఘటన మంత్రి భగవాన్ బీర్సా ముండా గిరిజన వీరుడు మొట్ట మొదటి స్వాతంత్ర సమర యోధుడు, దేశం కోసం, హక్కుల కోసం, చట్టాలు కోసం పోరాడి సాధించిన విజయాలు గురించి మార్గదర్శనం చెయ్యడం జరిగింది. అలాగే గిరిజన మహిళలు కోసం రెండు గ్రామాల్లో మండల అధ్యక్షులు గంగా ప్రసాద్ కుట్టు మిషన్ కేంద్రాలు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రఖండ ప్రముఖ్ చౌలం సాయిబాబు, మండల ప్రముఖ్ పోలెబోయిన రత్నకుమారి, కుల పెద్దలు సున్నం బుజ్జింగ రావు, సున్నం నాగమ్మ, గట్టిపల్లి రత్తమ్మ, సున్నం సుభద్ర, కమిటీ అధ్యక్షురాలు వట్టం లక్ష్మీ, కార్యదర్శి భారతి, క్రీడా ప్రముఖ సోయం ప్రసాద్, జార సాంబశివరావు, ఏకోపద్యాయ ఆచార్య జార ఝాన్సీ, యువకులు అర్జున్, రమేష్, నవీన్, కుట్టు మిషన్ ట్రైనర్ సున్నం భవాని తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# ఇండ్ల స్థలాల కోసం జర్నలిస్టుల దీక్షలు

**మద్దతు తెలిపిన ముంజాల భిక్షపతి**




**వెంకటాపూర్, నవంబర్ 16, ప్రభాతవార్త :**
వెంకటాపూర్ మండలంలోని జర్నలిస్టులు పాలంపేట రామప్పలో ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలాలు ఇవ్వాలని దీక్షలు కొనసాగిస్తున్నారు. వారికి మద్దతుగా ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల భిక్షపతి గౌడ్ జర్నలిస్టులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు కీలకంగా వ్యవహరించారని, వారికి ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు బేతి సతీష్, రంగిశెట్టి రాజేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో దివంగత జడ్పీ చైర్మన్

**జగదీశన్న కుటుంబం ఇంటింటా ప్రచారం**

**కన్నీరు పెట్టుకున్న జగదీశ్ సతీమణి రమ్య**



**ములుగు, నవంబర్ 16, ప్రభాతవార్త :**
ములుగు మండలంలోని మల్లంపల్లిలో దివంగత నేత జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశన్న కుటుంబ సభ్యులు రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డితో కలిసి గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గత కొన్ని నెలల క్రితం జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ గుండె పోటుతో మరణించగా, ములుగు ఎన్నికల ఇంచార్జీ సతీష్ రెడ్డి మల్లంపల్లి లో ప్రచారం మొదలు పెట్టగానే జగదీశన్న సతీమణి రమ్య భావోద్వేగానికి లోనై కన్నీరు పెట్టుకోగా ఆమెను ఓదార్చారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మల్లంపల్లి అంటే జగదీశ్‌కు ప్రాణమని, సిఎం కేసిఆర్ ఆశీర్వదించి పంపిన ములుగు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కేసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ఓటర్లకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. తన భర్త జగదీశ్ కోరిక మేరకు మల్లంపల్లిని మండలంగా కేసిఆర్ ప్రకటించారని, నాగజ్యోతిని గెలిపించి సిఎంకు కానుకగా ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగదీశన్న కుటుంబ సభ్యులు సత్యతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోవింద్ నాయక్, పొదెం క్రిష్ణ ప్రసాద్, సర్పంచ్ చంద కుమార స్వామి పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపిలను తరిమికొట్టాలి

**-కేసీఆర్ భీమాతో ఇంటింటికి**
**-అభివృద్ధి చేశా ఆశీర్వదించండి**
**-ఎన్నికల ప్రచారంలో టిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

*పరకాల, నవంబర్ 16, ప్రభాతవార్త*

కాంగ్రెస్, బిజెపిలను తరిమికొట్టాలని, ప్రజలు బిఆర్ఎస్ వైపే మొగ్గుచూపుతున్నారని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం పరకాల మండలంలోని పైడిపల్లి నాగారం గ్రామంలో వరంగల్ ఎంపీ పసు నూరి దయా కర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి



మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ఉచిత కరెంట్ ఇవ్వలేదని, బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక 24 గంటట ఉచిత కరెంటు ఇవ్వడం జరుగు తుందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కు తుందన్నారు.



తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి ఇతర వాడకానికి కరెంటు ఎంత కేటాయిస్తారని, రాష్ట్రానికి కేంద్రం ప్రతిపాదన పంపిందని, 25 వందల ఓట్లు కేటాయిస్తామని కేంద్రం తెలిసి నప్పటికీ కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఉచితంగా కరెంటు ఇస్తామని ఎవరికి మీటర్లు బిగించి ఇబ్బందులు పెట్టే ప్రసక్తే లేదని కేసీఆర్ బదులిచ్చారన్నారు. రైతులకు పెట్టుబడి కోసం సహాయం అందిస్తున్నామని, రైతు భీమా, పంటలు ఎండ బెట్టడానికి కళ్లాలు ఏర్పాటు చేశామన్నారు, బీడీ కార్మికులకు పెన్షన్లు, కళ్యాణలక్ష్మి వంటి పథ కాలను ప్రవేశపెట్టమన్నారు. కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో రైతు బంధు, రైతు భీమా, బీసీ బంధు, మైనార్టీ బంధు, దళిత బంధు, షాదీ ముబా రక్, కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్టు లాంటి ఒక్క పథకం కూడా ఎందుకు అమలు చేయడం లేద న్నారు. మొండి చేతికి ఓటు వేస్తే తిరిగి కరెంటు, నీటి కష్టాలు వస్తాయన్నారు. గతంలో అధి కారంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశారన్నారు. రెండేళ్ల పాటు కరోనా విపత్కర పరిస్థితులున్నా నియోజక వర్గంలో వేలాది కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేశామాన్నారు. హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని, పరకాల నియోజకవర్గంలో కూడా ప్రజలు గులాబీ పార్టీ వైపే ఉన్నా రన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి లను తరిమికొట్టాలన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతులకు రైతు బంధు లేదని ఎలాంటి అభివృద్ధి సాధ్య పడడంలేదన్నారు. నేడు కరెంటు, ఎరువుల కొరత లేదన్నారు. బిజెపి కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎలాంటి అభివృద్ధి చెందలేదని, తెలంగాణలో ఉన్న అభివృద్ధిని చూసి నేర్చు కోవాలన్నారు. పరకాల కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులకు ఓట్లు అడిగే హక్కు లేదని, బిఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించా లన్నారు.



ఈ కార్య క్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్ది పక్కా లోకల్

**- అభివృద్ధిని నమ్ముకున్నా ఆశీర్వదించండి**
**- కాంగ్రెస్ అభ్యర్థికే గ్యారంటీ లేదు... ఇంక పథకాలకెక్కడిది**

*ఖానాపురం, నవంబర్ 16, ప్రభాతవార్త*

ఎమ్మెల్యేనైన నాటి నుండి నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికి అందుబాటులో ఉంటూ లోకల్



వ్యక్తిగా ఉన్నానని అభివృద్ధిని నమ్ముకున్నానని నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని మరింతలా అభివృద్ధి చేయడానికి మళ్లీ ఆశీర్వ దించాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శ న్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిలుకమ్మ నగర్, దబ్బీర్‌పేట, ఈర్యతండా, చిలుకమ్మ తండా, పర్శతండా, అయోధ్యనగర్, అశోక్ నగర్, బండ మీది మామిడి తండా, మనుబోతుల గడ్డ, పెద్దమ్మగడ్డతో మండల కేంద్రం లో గురువారం ఎన్నికల ప్రచార కార్యక్ర మాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి మహిళలు బతుకమ్మలతో, భోనాలతో ఘనంగా స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శ న్‌రెడ్డి మాట్లాడుతూ



తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత ఒక కేసిఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే పాఖాల సరస్సు అంటే తెలువని వ్యక్తులు లేరని అలాంటి పాఖాల సరస్సు ను గత నాయకులు గోదావరి జలాలు తీసుకొస్తామని ప్రతి ఎలక్షన్‌లో అదే మాటలు చెప్పి మిమ్మల్ని మోసం చేశారని అన్నారు. నన్ను ఎమ్మెల్యేగా చేయడంతోనే పాఖాలకు గోదావరి జలాలు తీసుకొచ్చి మీకిచ్చిన మాట నిలబెట్టుకున్న వ్యక్తిగా మళ్లీ మీ ముందుకు వచ్చి ఓటు అడుగుతున్నానని అన్నారు. మీ బిడ్డగా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. కేసిఆర్ మేనిఫేస్టోతో పేద, బడుగు, బలహీణ



వర్గాలకు ఎంతో లబ్ధి చేరుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్లయితే, కరెంటు కష్టాలు మళ్లీ మొదలవుతాయన్నారు. పాఖాల సరస్సు క్రింద పంట కాల్వలన్ని పునర్ నిర్మించి చివరి ఆయకట్టు వరకు నీరందేలా చేస్తానని అన్నారు. గోదావరి జలాలతో ఈ ప్రాంతాన్ని మొత్తం సస్యశ్యామలం చేస్తానని అన్నారు. పోడు భూములు, గిరిజనులు, గిరిజనేతరులకు హక్కులు కల్పించే బాధ్యత నాదని ప్రతి ఒక్కరికి పట్టాలు అందేలా చూస్తానని అన్నారు. కాంగ్రెస్ నాయకులకి గ్యారంటీ లేదని అలాంటి ఇచ్చిన పథకాలకు ఇంకా గ్యారెంటీ ఎక్కడ ఉంటుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, యువ నాయకులు రాణా ప్రతాప్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటరామ్ నర్సయ్య, అన్ని గ్రామ పంచాయతీల సర్పం చ్‌లు, ఎంపిటిసిలు, ఆర్ఎస్ఎస్ తుంగబందం కన్వీనర్ వేజెల్ల కిషన్, వడ్డె వెంకటేష్‌తో పాటు పలువురు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అవినీతి రహిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలి

**-రిటైర్డ్ ఐఏఎస్ అధికారి మురళి**

*చెన్నారావుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త*



విద్యా వైద్య సంక్షేమ రంగాలకు అధిక ప్రాధాన్యతనిచ్చే సమర్థులైన అభ్యర్థులను గెలిపించుకొని అవినీతి రహిత రహిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్యయాత్ర గురువారం చెన్నారావుపేట మండల కేంద్రానికి చేరుకుంది. ప్రధాన కూడలిలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో అడుగడుగున అక్రమాలు జరుగుతున్నాయన్నారు. విద్యా, వైద్య రంగాలను విస్మరించి ముఖ్యమంత్రి దోపిడి పాలన చేస్తున్నాడన్నారు. అమలుకు సాధ్యం కాని హామీలతో మరోసారి ప్రచారం చేపడుతున్న బిఆర్ఎస్ నాయకుల మాటలను నమ్మవద్దన్నారు. మూడోసారి అధికారం ఇస్తే తెలంగాణ ప్రజలకు తిప్పలు తప్పవన్నారు. బంగారు తెలంగాణ తెస్తామని చెప్పిన ముఖ్యమంత్రి అప్పుల తెలంగాణ చేశాడన్నారు. ఉన్న భవణాలను కూల్చివేసి కొత్తవి కడుతూ అభివృద్ధి అంటున్నారన్నారు. పేద ప్రజలకు విద్యా వైద్యాన్ని అందించినప్పుడే సుమపరిపాలన సాధ్యమవుతుందన్నారు. అలాగే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులై తమ ఓటు హక్కును స్వేచ్ఛ యుతంగా వినియోగించుకోవాలన్నారు. మేదావులను విద్యావేత్తలను ఎన్నుకుంటేనే సమర్థవంతమైన పాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జి జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫేసర్ వినయకరెడ్డి, అన్వేష్, పద్మజ, శంకర్, మోడెం మల్లేషం, ఈర్లపైడి, స్వరూప, నిర్మళ, సంధ్య, సౌజన్య, గౌస్, రాములు, మోడెం శ్రీలత, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు గుర్తింపు కార్డు ఓటరుకే అందజేయాలి

*మహబూబాబాద్, నవంబర్16, ప్రభాతవార్త*



ఓటరు గుర్తింపు కార్డులను సంబంధిత ఓటరుకు మాత్రమే అందజేయాలని జిల్లా ఎన్నికల అధకారి, కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు. గురువారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 54వేల ఓటరు గుర్తింపు కార్డులను పంపిణీకై చర్యలు తీసుకున్నందున పోస్టల్ ద్వారా సంబందిత ఓటరుకు మాత్రమే అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్డుల పంపిణీ తీరును తెలియజేస్తూ రోజువారిగా ఎన్ని కార్డులు పంపిణీ అయ్యాయో నివేదిక అందించాల్సిందిగా అధికారులకు సూచించారు. వారం రోజుల్లో డెలివరి కాని కార్డులను కలెక్టర్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎన్నికల సెక్షన్ తహశీల్దారు పవన్‌కుమార్, సిబ్బంది రంజిత్, పోస్టల్‌శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకై ఎన్సీసి క్యాడెట్ల కవాతు

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 16, ప్రభాతవార్త*

వరంగల్ నగరం దేశాయిపేటలోని సికెఎం ప్రభుత్వ కళాశాలలో గురువారం మాదక ద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శశిధర్ మాట్లాడుతూ డ్రగ్స్ నివారణలో యువ తరంగాలు అయిన ఎన్‌సిసి క్యాడెట్లు ప్రధాన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, గ్రామ, జిల్లా, రాష్ట్రం, దేశం యొక్క అభ్యున్నతికి యువశక్తి ప్రధానమని కొనియాడారు. ప్రస్తుత కాలంలో డ్రగ్స్‌కు అనేక మంది యువత అలవాటు పడి ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారని, డ్రగ్ రహిత సమాజాన్ని సాధించడమే మనందరి ముఖ్య లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ చొరవతో పాటు వారి కుటుంబాలు, వ్యక్తులు అందరూ కలిసి




యువతకు మత్తు పదార్థాలపై పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. డ్రగ్స్ ఎక్కువగా తీసుకోవడం వలన కుటుంబం, కుటుంబ సభ్యులతో ప్రేమానుబంధాలు బలహీనపడి వారి యొకనక జ్ఞాపక శక్తి తగ్గి జీవచ్ఛవంలా మారుతారని సూచించారు. ఎప్పటికపుడు యువతను సన్మార్గంలో నడిపించే విధంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని వరంగల్ 10వ బెటాలియన్ కమాడంగ్ ఆఫీసర్ కల్నల్ కందూరి సూచించారు. అనంతరం ఎన్‌సిసి క్యాడెట్ల కవాతును సికెఎం ప్రభుత్వ కళాశాల నుంచి పోచమ్మ మైదాన్ జంక్షన్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్‌ధర్మారెడ్డి, ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ పి.సతీష్ కుమార్, మోహన్, జికె.కుమార్, రమేష్, శ్రీనివాస్, అరుణ, సుమలత, ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.




# జిల్లాలో ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**- జనరల్ అబ్జర్వర్ డా.హెచ్.ఎన్‌గోపాలకృష్ణ**

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

జిల్లాలోని ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించ డానికి నోడల్ అధికారుల సమన్వ యంతో పనిచేయాలని అన్ని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డా. హెచ్. ఎన్. గోపాలకృష్ణ సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో ఈనెల 30వ తేదిన జరుగనున్న శాసనసభ ఎన్నికలపై ఎన్నికల నోడల్ ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశాన్ని గురువారం జనరల్ అబ్జర్వర్ గోపాలకృష్ణ పోలీస్ అబ్జర్వర్ తోగో కర్గా ఎక్స్ పెండ్ అబ్జర్వర్ రాహుల్ పంజాబ్రావ్, గవండేలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించి వివిధ



శాఖలు ఇప్పటి వరకు చేపట్టిన కార్యచరణ గురించి ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌళిక వసతులు కల్పించాలని సూచించారు. పోలింగ్ జరిగే 30వ తేదిన ఏ చిన్న పొరపాటు జరగకుండా పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఈ నెల 29, 30వ తేదిల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరావు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ శాతాన్ని పెంచే విధంగా స్వీప్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద త్రాగునీరు, విద్యుత్, తదితర మౌళిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా, కలెక్టర్ సిక్తపట్నాయక్,ట్రైనీ కలెక్టర్ శ్రద్దాశుక్లా, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఎ భారీ, డీఆర్వో వైవి గణేష్, డీఈవో డాక్టర్ అబ్దుల్‌హై, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గులాబి జెండా... గుండెల నిండా..

**-అభివృద్దిని చూసి, బిఆర్ఎస్ పార్టీలో చేరిన 1500 మంది యువత**

**-పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ చీఫ్‌విప్**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో యువకుల పాత్ర అనిర్వచనీయమైనదని ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత మాజీ మంత్రి స్వర్గీయ దాస్యం ప్రణయ్‌భాస్కర్ ఆనాడు తెలంగాణకు జరుగుతున్న అన్యా యాన్ని ప్రశ్నించి తన పదవికి రాజీనామా చేస్తే తన స్ఫూర్తితో తన సోదరుడు నేటి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ ఎనలేని పోరాటం చేశాడని అట్లాంటి పోరాట కుటుం బానికి అండగా ఉంటానని యువనేత 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ ఆధ్వర్యంలో హనుమకొండ నలు మూలల నుండి విచ్చేసిన 1500 మంది యువ మిత్రులు, బిఆర్ఎస్ అభ్యర్థి వినయ్‌భాస్కర్ సమయంలో గులాబి పార్టీలో చేరగా ఆయన వారికి కండువా కప్పి పార్టీలోకి




సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్‌గౌడ్, రైతుసమన్వయ సమితి సభ్యులు సుంచు కృష్ణ, బిఆర్ఎస్ నాయకులు కరుణాకర్, కొపెలవాయి రాంబాబుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో కారు జోరు

**- డప్పుకొట్టి.. దరువేసి..**

**- ప్రచారంలో దూసుకెళుతున్న దయన్న**

**- అడుగడుగున జన నీరాజనాలు... బ్రహ్మారథం పడుతున్న ప్రజలు**

**- అందరి వాడిని ఆశీర్వదించండి**

**- మంత్రి ఎర్రబెల్లి**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి ఇంటింటి ప్రచారంలో దూసుకెళుతున్నారు. గురువారం పాలకుర్తి, దేవురుప్పుల మండలాల్లో ఇంటింటి ప్రచారంలో డప్పుకొట్టి దరువేసి గ్రామాలలోని ప్రజలతో మమే కమై ప్రచార జోరు పెంచారు. దేవురుప్పుల



మండలంలోని రామచంద్రాపురం, పెద్దతండా, రాంబోజు గూడెం, నల్లకుంటతండా, చిప్పరాళ్ల బండతండా, అప్పిరెడ్డిపల్లి, బోలుకొండ, చిన్న మడూరు, బంజర గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన ఎర్రబెల్లికి ప్రతి గ్రామాల్లో తండాల్లో బతుకమ్మలు, పూలమాలలు, డోలు డప్పు వాయిద్యాలతో రేలార్‌ఫేమ్ గంగ జానపథ గాయిని కనకవ్వ, జబర్దస్త్ రాజమౌళి



ఆటపాటలతో ప్రజలు మంత్రి ఎర్రబెల్లికి ఘన స్వాగతం పలికి బ్రహ్మారథం పట్టారు. పల్లెలన్ని కోలాహలంగా మారాయి. ప్రచారంలో ప్రజలను ఉద్దేశించి మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ పాలకుర్తి ప్రజలు తనను గత మూడు పర్యాయాలు ఆదరించారని పాలకుర్తిని అన్ని రంగాల్లో కేసిఆర్ ఆశీస్సులతో అభివృద్ధి చేశానని అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఆలోచించి ఆశీర్వ దించి అధిక మెజార్టీతో తనను గెలిపించా లని మంత్రి ఎర్రబెల్లి ప్రజలను కోరారు. ప్రజల కష్ట సుఃఖాల్లో పాలు పంచు కోవడమే కాకుండా ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని కోట్ల రూపాయల నిధులతో పాలకుర్తి పల్లెలని అభివృద్ధి చేశానన్నారు. కరోనా కష్టకాలంలో సైతం మీవెంట ఉన్న నన్ను నాల్గోసారి అత్యధిక మెజార్టీని ఇచ్చి ఆదరించాలని ప్రజలకు దయన్న పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసిఆర్‌తోనే సాధ్యమని



కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలంగాణ ప్రజలు కేసిఆర్ వెంటనే ఉన్నారని కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని దయాకర్‌రావు అన్నారు. పాలకుర్తి ప్రజల ఆశీస్సులతో అత్యధిక నిధులు తీసుకొచ్చి సాగునీరు, త్రాగునీరు, అందించడమే కాకుండా కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేశానని దయాకర్‌రావు అన్నారు. ప్రజల మనిషి అయిన దయన్ననే గెలిపించుకుంటామని ప్రజలు ఎర్రబెల్లికి జేజేలు కొట్టారు.



## స్ట్రాంగ్ రూం పరిశీలన

మహబూబాబాద్, నవంబర్16, ప్రభాతవార్త



జిల్లాకేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో స్ట్రాంగ్‌రూం భద్రతతోపాటు కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నందున జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంకతో కలిసి జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్ గురువారం సందర్శించి పరిశీలించారు. ముందుగా స్ట్రాంగ్ రూం భద్రతను పరిశీలించి అనంతరం కౌంటింగ్ కేంద్రం ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం ఐడిఒసికి చేరుకున్న అధికారులు సెకండ్ రాండమైజేషన్‌పై పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌ను పరిశీలించారు. మైక్రో అబ్జర్వర్‌లకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సుబ్బారావు, ఎల్‌డిఎం సత్యనారాయణమూర్తి, ఈడిఎం ప్రశాంత్, ఐటి టెక్నికల్ వినయ్, మధు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో కవి గాయకుల పాత్ర అమోఘం

**- కలెక్టర్ సిక్తాపట్నాయక్**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

సామాజిక సమస్యలపై రచనలు చేసి పాటల ద్వారా చైతన్యం నింపుతూ



సమాజ అభివృద్ధికి దోహదపడే కవి గాయకుల పాత్ర అభినందనీయమని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. నవంబర్ 30న రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే శాసన సభ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు వినియోగంపై పాట ద్వారా అవగాహన కల్పించుటకు జిల్లా బాలల పరిరక్షణ విభాగంలో ప్రొటెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న సారం ప్రవీణ్‌కుమార్(కళాశ్రీ) రాసిన ప్రజాస్వామ్య మనుగడకు ఓటు ఆయుధం పాటను స్థానిక కాజీపేట పోలీస్‌స్టేషన్లో ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రావెళ్ల రామారావు స్వరకల్పన గానం చేయగా గురువారం రోజున కలెక్టర్ ఛాంబర్లో సంబంధిత పాట సీడిని ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న సామాజిక సమస్యల పరిష్కారం కోసం మరెన్నో రచనల ద్వారా మార్పు తీసుకురావాలని, ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో రాసిన పాటను ప్రజల్లోకి చేరేలా ఓటు శాతాన్ని పెంచుటకు పలు సామాజిక మాధ్యమాల ద్వారా అందించి ప్రజాచైతన్యం కల్పించాలని ఆకాంక్షించారు.

## ప్రతి పౌరుడు ఓటు హక్కును బాధ్యతగా భావించాలి

మల్లర్‌రావు, నవంబర్ 16, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల, మల్లారంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు మాట్లాడారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నైతికంగా నిర్భయంగా, స్వేచ్ఛగా ప్రతి పౌరుడు తమయొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యావంతులు తమ కుటుంబ సభ్యులకు చుట్టుపక్కల ఉన్న ప్రజలకు ఓటుపై అవగాహన కల్పించాలని కోరారు. మానవహారం, ర్యాలీలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సుంకరి సత్యనారాయణ, గోనె పద్మ, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబబంది, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఐకేపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## ఎన్నికల సిబ్బందికి మాస్టర్ ట్రైనర్స్‌చే శిక్షణ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ కె.రాజమణి ఐఏఎస్, రవిష్‌గుప్తా ఐఏఎస్, పోలీస్ అబ్జర్వర్ సుజిత్‌కుమార్ ఐపీఎస్, డీసీపీ సీతారాం ఆధ్వర్యంలో రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. కేటాయించిన సిబ్బందికి మూడు నియోజకవర్గాలలో మాస్టర్ ట్రేనర్స్ చే శిక్షణ ఇవ్వడంజరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారిణి సుహాసిని, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ఎన్నికల నోడల్ ఆఫీసర్స్ సీపీవో ఇస్మాయిల్, ఎన్ఐసి జిల్లా సాంకేతిక వైజ్ఞానిక అధికారి కె.రాంప్రసాద్, ఈడీఎం దుర్గారావు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సాంస్కృతిక సారధి కళాకారుడిని సస్పెండ్‌చేస్తూ ఉత్తర్వులుజారీ

జనగామ, నవంబరు 16 ప్రభాతవార్త :



శాసనసభ ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన నేపథ్యంలో జనగామ జిల్లాకేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడిని సస్పెండ్‌చేస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం.. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున జిల్లాలో పనిచేస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు సైతం ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పక పాటించాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా రాజకీయ పార్టీల తరుపున ప్రచారం, ప్రభుత్వ పథకాల ప్రచారం నిర్వహించవద్దని నిర్దేశము-1ద్వారా సభ్యకార్యదర్శి, తెలంగాణ సాంస్కృతిక సారధి హైదరాబాద్ వారు సూచించడం జరిగిందన్నారు. ఈనెల 6వ తేదీన నర్సంపేట శాసనసభ నియోజకవర్గం పరిధిలో నర్సంపేటలో రాజకీయ పార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నట్లు వాట్సప్, ఫోటోలు ఉన్నట్లు ఫిర్యాదుల ద్వారా స్పష్టంగా తెలుస్తుందని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినందుకు జనగామ జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడుగా పనిచేస్తున్న బొమ్మెర రవిని ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనల ప్రకారం విధులనుంచి సస్పెండ్‌చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## నేడు కేయూలో జాతీయ కాన్ఫరెన్స్

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 16 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ బాటనీ విభాగంలో రీసెంట్ అడ్వాన్స్ ఇన్ బొటానికల్ రీసెర్చ్ అనే అంశంపై ఒకరోజు జాతీయ కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ పాల్గొంటారని, కీలక ఉపన్యాసం నవీన్‌కుమార్ ప్రసంగిస్తారన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

పాలకుర్తి, నవంబరు 16 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వార్డుసభ్యుడు కమ్మగాని రమేష్ తమ్ముడు కమ్మగాని శ్రీనివాస్ మృతిచెందగా ఆయన పార్థీవదేహాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని ఓదార్చి అన్ని విధాలు ఆదుకుంటామని మంత్రి దయాకర్‌రావు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాలకుర్తి సర్పంచ్ యాకాంతరావు, ఆరవ వార్డుసభ్యులు వీరమనేని హనుమంతరావు, కమ్మగాని నాగన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్ధశాస్త్ర విభాగంలో శ్రీనివాస్‌కు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 16 ప్రభాతవార్త :



కేయూ అర్ధశాస్త్ర విభాగ పరిశోధకుడు రామిశెట్టి శ్రీనివాస్‌కు యూనివర్శిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ శ్రీనివాస్ "ఆగ్రో ఎకనామిక్ కండిషన్స్ ఆఫ్ ట్రైబలన ఇన్ ద తెలంగాణ స్టేట్ విత్ స్పెషల్ రెఫరెన్స్ టు యానాది అండ్ ఎరకుల కమ్యూనిటీస్" అనే అంశంపై రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్.రాధాకృష్ణ పర్యవేక్షణలో పరిశోధనను పూర్తిచేశారు. హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన డాక్టర్ శ్రీనివాస్ ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కల్వకుర్తిలో అర్థశాస్త్ర విభాగ సహ ఆచార్యులుగా పనిచేస్తున్నారు. డాక్టర్ శ్రీనివాస్‌ను పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు తదితరులు అభినందించారు.

## షైన్ పాఠశాలలో అట్టహాసంగా బాలల దినోత్సవ వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 16 ప్రభాతవార్త :

నయీంనగర్‌లో షైన్ విద్యాసంస్థల్లో నవంబరు 14 పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ పిల్లలనుద్దేశించి మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిన్నపిల్లలతో ఏవిధంగా మమేకమయ్యేవారు తెలియచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవితరాణి నెహ్రూ గురించి కొనియాడారు. ఈసందర్భంగా విద్యార్థులు చాచాజీ వేషధారణలతో మంత్రముగ్ధుల్ని చేశారు. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణమంతా మారుమోగింది. అదేవిధంగా బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులచే స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు పాఠాలను పిల్లలకు బోధించడంలో ఉన్న కష్టసుఖాలను తెలుసుకుని ప్రతిరోజు బోధించే ఉపాధ్యాయులు ఎంత శ్రమ పడుతున్నారో దీని ద్వారా తమకు తెలిసిందని విద్యార్థులు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయ బృందం, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




## ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవం

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 16 ప్రభాతవార్త :



హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ ఆర్. ఆదిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల అర్థశాస్త్ర విభాగం అధ్యాపకుడు, రాష్ట్ర బీసీ సంఘం కన్వీనర్ డాక్టర్ శేషు మాట్లాడుతూ ప్రజాస్వామిక వ్యవస్థలో పత్రికా, మీడియా రంగాలు చాలా కీలకమైన పాత్రను పోషిస్తాయని, పత్రికలు సమాజానికి జవాబుదారితనంగా పనిచేయాలన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో పత్రికా వ్యవస్థ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఉన్నతంగా ఎదుగుతుందని, గన్ పవర్‌కంటే పెన్ పవర్ చాలా గొప్పదన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఆదిరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామిక వ్యవస్థకు నాల్గొ స్తంభంగా వెలుగొందుతున్న పత్రిక మీడియా వ్యవస్థ సమాజంలో బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పత్రికా స్వేచ్ఛ కేవలం పత్రిక యజమాన్యాలు తమ సొంతం అనుకోకుండా పత్రికా వ్యవస్థలు పనిచేస్తున్న ప్రతీ కార్మికునికి స్వేచ్ఛ ఉండే విధంగా యాజమాన్యాలు వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఐతే నేటి ఆధునిక ప్రజాస్వామిక పత్రికలు వాస్తవికతను వార్తరూపంలో పేర్కొనకపోవడం సమాజానికి నష్టం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ హరికుమార్, డాక్టర్ ఐలేశ్వర్, డాక్టర్ రాంబాబు, జర్నలిజం విభాగం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## దయాకర్‌రావును విమర్శిస్తే సహించేది లేదు

పాలకుర్తి, నవంబరు 16 ప్రభాతవార్త :

పాలకుర్తి నియోజకవర్గంలోని గొల్లకురుమలంతా బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెంటే ఉన్నారని, గొల్లకురుమల ఆత్మీయ సమ్మేళన సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ నాయకుల వెన్నుల్లో వణుకు పుట్టిందని, తట్టుకోలేని కాంగ్రెస్‌పార్టీ నాయకులు మంత్రి దయాకర్‌రావుపై మతిభ్రమించి అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని, రానున్న రోజుల్లో కాంగ్రెస్‌పార్టీకి, కాంగ్రెస్ అభ్యర్థికి నియోజకవర్గంలోని గొల్లకురుమలంతా బుద్ధిచెబుతారని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చిలువేరి పెంటయ్య, కత్తుల యాకయ్య, సతేంద్ర శ్రీనివాస్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గొల్లకురుమల ఆత్మీయ సమ్మేళన సభను చూసిన కాంగ్రెస్ నాయకులకు భయం పట్టుకుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావుకు గొల్లకురుమలంతా అండగా ఉండి భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన అసత్యపు మాటలను గొల్లకురుమలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బెల్లి యుగంధర్, శీల లింగయ్య, జిట్టబోయిన రమేష్, గోపన బోయిన అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చి ప్రేలాపనలు చేసే పొంగులేటికి ప్రజలే బుద్ధి చెబుతారు

-పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి
-పొంగులేటికి దమ్ముంటే చంద్రబాబు అరెస్టును ఖండించాలి : బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్
-కందాళ మంచి వ్యక్తి : మాజీ మంత్రి సంభాని



**నేలకొండపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్తః** పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేసే కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఎవరు గుత్తేదారో మీడియా ముందుకు రా.. తేల్చుకుందాం అని ఆయన సవాల్ చేశారు. నువ్వు ఒక్కటి మాట్లాడితే నేను వంద మాట్లాడగలను అని ఆయన హెచ్చరించారు. ఎవ్వరెన్ని మాట్లాడినా పాలేరు నియోజకవర్గంలో గెలిచేది తానేనని, వార్ వన్‌సైడ్ అని ఆయన చెప్పారు. గురువారం నేలకొండపల్లిలోని కందాళ క్యాంప్ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో పాలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ అబద్ధపు మాటలు చెప్పాలంటే నీకన్నా ఎక్కువ మాట్లాడుతానని ఆయన అన్నారు. ఏ పార్టీని కానీ వ్యక్తిని కానీ తిట్టాల్సిన అవసరం తనకు లేదన్నారు. లీడరయిన వ్యక్తి హుందాగా మాట్లాడాలని ఆయన చెప్పారు. ఎలక్షన్‌ల కోసం ఓట్ల కోసం నాకు అబద్దాలు చెప్పాల్సిన అవసరం లేదని ఆయన చెప్పారు. నియోజకవర్గంలో రూ.800 కోట్లతో సిసిరోడ్లు వేయించానని ఆయన చెప్పారు. నన్ను గుత్తేదారు అంటున్న శ్రీనివాసరెడ్డి నువ్వు చేసేది ఏమిటని ఆయన ప్రశ్నించారు. 2009 నుంచి తాను ఒక్క వర్క్ కాంట్రాక్ట్ పని కూడా చేయలేదని, నువ్వు ఇప్పటికి గుత్తేదారుగానే ఉన్నావని ఆయన అన్నారు. నువ్వు ఎక్కడికి వస్తావో చెబితే నేను అక్కడికి వస్తా నీకు ఎక్కడెక్కడి నుంచి డబ్బులు వస్తున్నాయో తేల్చి చెబుతానని ఆయన అన్నారు. పాలేరు ప్రజల బలం తనకే ఉందని, తానే అత్యధిక మెజార్టీతో గెలుస్తానని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎంపిగా ఉన్నప్పుడు పాలేరు నియోజకవర్గంలో తట్టెడు మట్టికూడా పోయలేదని ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గంను టూరిస్ట్ ప్లేస్‌గా అనుకుంటున్నారని, సైబీరియా కొంగల్లా వచ్చి పోదామని అనుకుంటున్నారని, పాలేరు ప్రజలు అమాయకులు కాదవని ఆయన చెప్పారు. కేసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత భక్తరామదాసు ప్రాజెక్టు ద్వారా సాగునీటిని అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.78 కోట్లతో పాలేరు పాత కాలువను ఆధునీకరించింది తెలంగాణ ప్రభుత్వమని ఆయన చెప్పారు. 2014లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆస్తి ఎంత, ఇప్పుడు ఎంత అని ఆయన ప్రశ్నించారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డికి దమ్ముంటే చంద్రబాబునాయుడు అరెస్టును ఖండించాలని ఆయన అన్నారు. ఏపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆత్మ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని ఆయన చెప్పారు. మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ తక్కువ మాట్లాడి ఎక్కువగా పని చేసే మంచి వ్యక్తి కందాళ ఉపేందరరెడ్డి అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రవతి, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, స్థానిక గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు సామినేని ెంటేశ్వరరావు, కాసాని నాగేశ్వరరావు, నంబూరి సత్యనారాయణ, వెన్నబోయిన శ్రీను, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, ఎండి వాజిద్, షేక్.హుస్సేన్, గొలుసు రవి, నల్లాని మల్లిఖార్జునరావు, కోటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ విజయాన్ని ఏశక్తీ ఆపలేదు

- బీఆర్ఎస్‌కు తిరుగులేదు... వనమాకు ఎదురులేదు
- కంటి ముందు అభ్యర్థి... ఇంటి ముందు అభివృద్ధి
- సంక్షేమ పథకాలే నా విజయానికి నాంది
- ఏజెన్సీ తండాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- మండలంలో వనమా విస్తృత ప్రచారం



**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 16 – ప్రభాతవార్త:** "బీఆర్ఎస్‌కు తిరుగులేదు... వనమాకు ఎదురులేదు... వనమా గెలుపు నల్లేరుపై నడకే... కంటి ముందు అభ్యర్థి.. ఇంటి ముందు అభివృద్ధి... సంక్షేమ పథకాలే విజయానికి నాంది..." అంటూ ఏజెన్సీ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం హోరెత్తింది.. ప్రజలంతా వనమాకు బ్రహ్మరథం పడుతున్నారు. ఎక్కడికి వెళ్లినా ఆప్యాయంగా పలకరించే వారే... నేను మీ వనమా... అంటూ ఆయన ప్రసంగం ప్రారంభించగానే ప్రజలంతా చప్పట్లు కొడుతూ మీరే రావాలి... మీరే కావాలి... మాకు తోడుగా మీరే ఉండాలంటూ చప్పట్లతో తమ మద్దతు తెలుపుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందని,ఏ ప్రభుత్వాలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసి అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిపారు... ఇలా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన, చేస్తున్న, అమలు చేసిన పథకాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించడంతో ప్రజలంతా కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించుకుంటామని జై... వనమా... జైజై వనమా... జై కేసీఆర్... జైజై తెలంగాణ అంటూ నినదించారు. గ్రామాల్లో పండుగ వాతావరణం సంతరించుకుంది. వందలాది మంది ప్రజలతో కలిసి ఆయన గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మండలంలోని రేగళ్ల, బంగారు చెలక, పునుకుడు చెలక, మైలారం తదితర ప్రాంతాల్లో విస్త్రత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పూలు చల్లుతూ వనమాకు స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్లు, గిరిజన నృత్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. తన తోడల్లుడు ఎడవల్లి కృష్ణతో కలిసి గ్రామాల్లో తిరిగారు. ఏజెన్సీ ప్రాంతాలైన బంగారుచెలక, ఉల్వనూరులకు రోడ్డు వేయించిన ఘనత తనదేనని, తనకు మళ్లీ



గెలిపిసేనత సేవకుడిలా పనిచేస్తానని, అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతానని వనమా అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇప్పించామని, దళిత బందు, రైతుబందు, బీసీ, మైనార్టీ బందులతో పాటు షాదీముబారక్, కల్యాణలక్ష్మి లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టిన సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## కారుకు ఓటు.. అభివృద్ధికి చోటు

**కూలీలతో కలిసి వరికోత కోసిన ఎమ్మెల్యే అభ్యర్థి రేగా**

**కరకగూడెం,ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు కరకగూడెం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఇందులో గడప గడపకు తిరుగుతూ



ఎన్నిల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. రోడ్డు వెంట కూలీలు వరిని కోస్తుండగా వారి వద్దకు వెళ్లి నాడు దండగ అన్న వ్యవసాయం.. నేడు పండగయ్యిందని అన్నారు.అందుకే వ్యవసా యానికి బీఆర్ఎస్ ప్రభుత్యం అంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. కూలీలతో కలిసి వరికోతకోసారు.కారు గుర్తుకు ఓటు వేయాలని అడిగారు.

## ఎంపీ వద్దిరాజు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

**కొత్తగూడెం, నవంబర్ 16 – ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ పరిధిలోని 23, 33 వార్డుల్లో 250 కుటుంబాలు, ఇంచార్జి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎడవల్లి కృష్ణల ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎడవల్లి కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘువ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మాత శిశు మరణాలు సంభవించకుండా చూడాలి

-ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు కావాలి
-మణుగూరు మండలంలో పల్లె దవాఖానలను సందర్శించిన డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ శిరీష

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 16 :** ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పులు కావాలని, మాత శిశు మరణాలు సంభవించకుండా చూడాలని డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ శిరీష అన్నారు. ఆమె గురువారం మణుగూరు మండలం కూనవరం. మున్సిపాలిటీలో రాజుపేట గ్రామంలోని పల్లె దవాఖానలను సందర్శించి రికార్డులను, ఈడీడీ క్యాలండర్ పరిశీలించారు. అనంతరం మణుగూరు పీహెచ్‌సీ నందు అసంక్రమిత వ్యాధులపై ఎఎన్ఎంలకు నిర్వహిస్తున్న శిక్షణను పరిశీలించారు. ఈ సంతర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పల్లె దవాఖానలో 30 సంవత్సరాల వయస్సు పై బడిన వారికి సుగర్, రక్తపోటు పరీక్షలు నిర్వహించి మందులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య, డాక్టర్ స్పందన, డాక్టర్ శివకుమార్, డాక్టర్ నిశాంతి రావు, డాక్టర్ సంకీర్తన, డీపీవో దుర్గ తదితరులు పాల్గొన్నారు.



## ఏకగ్రీవంగా జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 16 - ప్రభాతవార్త:*



జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘానికి జరిగిన ఎన్నికల కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఈ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా రత్నాకరం శ్రీనివాసరాజు, వలస కోటేశ్వరరావులు వ్యవహరించారు. అధ్యక్షుడిగా రామిశెట్టి రమేష్, జనరల్ స్కెటరీగా డీకొండ రవికుమార్, ట్రెజరర్‌గా లగడపాటి సురేష్, మల్లికార్జున్, మీనా కుమారి, ప్రమీల, కృష్ణకుమారి, సత్యనారాయణ, మహేశ్వరరావు, స్వామినాథం, రామకృష్ణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాన్ని అందించారు.

## చట్టబద్దమైన బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనకపోతే సింగరేణి మనుగడకే ప్రమాదం

### - బీఎంఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి

*కొత్తగూడెం, నవంబర్ 16 - ప్రభాతవార్త:*



చట్టబద్దమైన బొగ్గు బ్లాకుల వేలంలో రాజకీయ కారణాలతో పాల్గొనకపోతే సింగరేణి మనుగడకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, సింగరేని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ట్రాన్స్‌కో, జెన్కో సంస్థల నుంచి బకాయిలు వసూలు చేయాలని బీఎంఎస్ జాతీయ నేత కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన సింగరేని సీఎండీ నడిమెట్ల శ్రీధర్‌కు లేఖను పంపించారు. సంస్థ, కార్మికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వేలంలో పాల్గొనాలని అన్నారు. ఈనెల 15 నుంచి బొగ్గు మంత్రిత్వశాఖ ప్రారంభించిన బొగ్గు బ్లాకుల 8వ విడత వేలం గురించి మీ దృష్టికని ఆకర్షించాలనుకుంటున్నామని, ఈ విషయానిన అవాంఛనీయ రాజకీయం చేయడం తగదని, చట్టబద్దమైన బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియ బహిష్కరిండచం వల్ల సంస్థ పూర్తిగా దెబ్బతింటుందని అన్నారు. ఈ మేరకు ఆయన వెల్లడించిన విషయాలను ఏబీకేఎంఎస్ బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్ మీడియాకు విడుదల చేశారు. సింగరేణికి చాలా లాభదాయకంగా ఉన్న కోయగూడెం కోల్ బ్లాక్3 కోల్పోయిందని, ఇది దాదాపు 119 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలను కలిగి ఉందని, ఈ బ్లాక్ కోయగూడెం ఓసీ నిర్వహణకు ఆనుకొని ఉందని, ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలు కోయగూడెం ఓసీ3కి ఉపయోగపడేవి, తక్కువ మూలధన పెట్టుబడితో దీనిని ప్రారంభించవచ్చని అన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని సింగరేణి వేలంలో పాల్గొనాలని కోరారు.

## నాసా, స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్టులో శ్రీచైతన్య విద్యార్థులు అర్హత

*పాల్వంచ, నవంబర్ 16 - ప్రభాతవార్త:*

పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో 2023-24కు గాను నాసా వారు నిర్వహించే నాసా స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్టుకు విద్యార్థులు 33 మంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏజీఎం జయప్రకాష్ వారిని అభినందించి నాసా కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి వర్ధిఇని, పీపీటీ ఇంచార్జి శిరీష పాల్గొన్నారు.



## మండల అధ్యక్షుడిగా రేస్ గుర్రం

*చంద్రుగొండ, నవంబర్ 16 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ మండలంలోని ఫోటో అండ్ వీడియో అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా నాయకుల సమక్షంలో ఎస్ఆర్ కేఆర్ పంక్షన్ హాల్‌లో ఎన్నికలు నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మండలంలోని మొత్తం 29 మంది సభ్యులు ఉండగా ఎన్నికల ఓటు హక్కు 29 మంది వినియోగించుకున్నారు. ఇరువురు అభ్యర్థులు గోపి నాయకుడు, గుర్రం సురేష్‌బాబు పోటీలో నిలబడగా గోపినాయుడుకు 12 ఓట్లు పోలయ్యాయి. సురేష్‌బాబుకు 17 ఓట్లు రావడంతో మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ హనుమ, కోశాదికారిగా బండ్ల నాగరాజులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు మారుతి ప్రకాష్, కేసరి సుధాకర్‌రెడినడ, వనచర్ల రామకృష్ణరావు, బల్లెం అనీల్, పంపన రమేష్, శవడం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వ్యక్తిని కొట్టి గాయపర్చిన కేసులో ముగ్గురిపై కేసు నమోదు

*చంద్రుగొండ, నవంబర్ 16 - ప్రభాతవార్త:*



మండలంలోని తుంగారం పంచాయతీ సుంకరబంజర్ గ్రామంలో వ్యక్తిని కొట్టి గాయపర్చిన కేసులో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు గురువారం ఎస్సై మాచినేని రవి అన్నారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... సుంకరబంజర్ గ్రామానికి చెందిన మాలోత్ మంగీలాల్‌పై దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. బుధవారం రాత్రి క్షతగాత్రుడు మద్యం సేవించి వీరన్నతో గొడవ పడ్డాడు. ఈ గొడవలో వీరన్న, అతని భార్య దివ్య, వీరన్న తల్లి రాణిలు కలిసి మంగీలాల్‌ను కొట్టారు. వీరన్న కత్తితో మంగీలాల్‌ను గాయపర్చాడు. మంగీలాల్‌పై దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



## మొబైల్ అందజేత

*కొత్తగూడెం క్రైం, నవంబర్ 16 - ప్రభాతవార్త:*

తనకు దొరికిన మొబైల్ కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చాడు ఓ ఆటో డ్రైవర్. కొత్తగూడెంకు చెందిన ఆటో డ్రైవర్ ప్రేంకుమార్ తనకు మొబైల్ దొరికిందని ట్రాఫిక్ పోలీసులకు అందజేశారు. ఆ మొబైల్‌ను ట్రేస్ చేసి కానిస్టేబుల్ తాటి రాజేష్‌గా గుర్తించి ఆ మొబైల్‌ను కానిస్టేబుల్‌కు అందజేశారు.

## వలస గొత్తికోయ గ్రామంలో వైద్యశిభిరం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

పర్ణశాల పీహెచ్‌సీ పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామం వలస గొత్తికోయ గ్రామమైన బక్కచింతలపాడు గ్రామంలో పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా. రేణుకారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. ఈ వైద్యశిభిరంలో సుమారు 46 మంది గ్రామస్తులకు వైద్య చికిత్సలను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇద్దరు జ్వరపీడితులను పరీక్షించి ఆరోగ్య జాగ్రత్తలు తెలిపి మందులు పంపిణీ చేశారు. ఈ వైద్యశిభిరంలో హెచ్.వీ. అనసూర్య, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఏఎన్ఎం నర్సమ్మ, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై అవగాహన

*పినపాక, నవంబర్ 16, ప్రభాతవార్త*

పినపాక జూనియర్ కళాశాలలో గురువారం ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎంపిడిఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కళాశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ శేషుబాబు అధ్యక్షతన మాక్ పోలింగ్ నిర్వహించాగా ఈ కార్యక్రమంలో నలుగురు ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేయగా మిగిలిన విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు జరపగా అత్యధిక ఓట్లు సాధించిన విద్యార్థిని ఎమ్మెల్యేగా ప్రకటించారు. ఎంపిడీఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ మాదిరి ఎన్నికల నిర్వహించడం వలన విద్యార్థులకు ఎన్నికలపై పూర్తిస్థాయిలో అవగాహన కలుగుతుందని తెలిపారు. విద్యార్థులచే ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించారు. స్లీప్ 2023 ఆధ్వర్యంలో నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్ బీమాతో ఇంటింటికి ధీమా

*అశ్వాపురం,నవంబర్16,ప్రభాతవార్త.*



కేసీఆర్ బీమాతో ఇంటింటికి ధీమా అని, కేసీఆర్ నాయకత్వం రాష్ట్ర ప్రజలకు శ్రీ రామరక్ష అని ప్రభుత్వవిప్ బీఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. గురువారం ఆయన మండలపరిధిలోని మల్లెలమడుగులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామ మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన పదేళ్ళలో కేసీఆర్ హాయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అన్నివర్గాల ప్రజలకు అందుతున్నాయని నియోజకవర్గంలో తాను అనుకున్న దానికన్నా ఎక్కువ అబివృద్ధి జరిగిందని మరోమారు కారు గుర్తుకు ఓటువేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

## స్వేచ్ఛాయుత పోలింగ్ నిర్వహణకు పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

*అశ్వాపురం,నవంబర్16,ప్రభాతవార్త.*




ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలు సురక్షిత స్వేచ్ఛాయుత శాంతియుత వాతావరణంలో నిర్వహి స్తామని ప్రజలకు భరోసా కల్పించేందుకు గురువారం మణుగూరు సబ్‌డివిజనల్ పోలీసులు సీఐ రవీందర్ నేతృత్వంలో మొండికుంట నుండి మల్లెలమడుగు రామచంద్రాపురం నెల్లిపాకబంజర మీదుగా ఆనందాపురం వరకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధంలాంటిదని మీకు నచ్చిన వ్యక్తికి మీరు ఓటు వేసుకునే అధికారం మీకు వుందని మిమ్ములను ఎవరైనా బెదిరించినా ప్రలోభపెట్టినా భయభ్రాంతులకు గురిచేసినా 100కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడూళ్ళబయ్యారం సీఐ శివప్రసాద్ అశ్వాపురం కరకగూడెం ఏడూళ్ళబయ్యారం ఎస్సైలు సురేష్ రాజారాం సురేష్ ఏఎస్సై రాంకీ యాదవ్ టిఎస్ఎస్పి సిఐఎస్ఎఫ్ బెటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

-ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపెడుతాం-మానుకోట నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు



మహబూబాబాద్, ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటి పరిధిలోని బాబునాయక్‌తండా, మంగలికాలనీ, రెడ్డిబజార్‌లలో ప్రజలు కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి సతీమణి ఉమామురళీనాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఎంటో చేసి చూపెడుతామని అన్నారు. నేను గతంలో మున్సిపల్ చైర్మన్‌గా విధులు నిర్వహించే సమయంలో మహబూబాబాద్‌ను అన్ని హంగులతో తీర్చిదిద్దిన ఘనత కాంగ్రెస్‌పార్టీదే అని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న పాలకులు గతంలో నేను చేసిన అభివృద్ధిని చూపెడుతూ తామే చేశామని చెప్పుకుంటున్నారని ఆమె ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రతి ఇంటికి తిరిగి ప్రజల్లో చైతన్యం చేస్తూ అవగాహన కల్పించడం జరుగిందన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలన్ని అమలు చేస్తామన్నారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫి ఏకకాలంలో చేస్తామన్నారు. ఆర్టీసీలో ప్రతి మహిళకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. 200యూనిట్ల వరకు ప్రతి ఇంటికి ఉచిత కరెంట్ అందజేయడం జరుగుతుందన్నారు. మహిళలకు ప్రతి ఒక్కరికి రూ. 2500చొప్పున అందజేస్తామన్నారు. రైతుభరోసా కింద రైతులకు, కౌలురైతులకు ఏకరానికి రూ. 15వేలు, వ్యవసాయ కూలీలకు రూ. 12వేలు, వరిపంటకు క్వింటాల్‌కు రూ. 500బోనస్, ఇల్లులేని వారికి ఇందిరమ్మ ఇల్లు, చేయూత కింద నెలవారి పెన్షన్ రూ. 4వేలు, యువ వికాసం కింద రూ. 5లక్షల విద్యాభరోసా కార్డు అందజేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రచారానికి మద్ధతుగా సిపిఐ నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలు స్వచ్ఛందంగా భారీసంఖ్యలో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. రాక్షస పాలన నుండి విముక్తి పొందాలంటే మీరందరు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, మాజీ వార్డు కౌన్సిలర్ చెలమల నారాయణ, నీరుటి సురేష్, సిపిఐ నాయకులు చిదిరాల జ్ఞానేశ్వర్, కాంగ్రెస్‌పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు స్వర్ణలత, కవిత, శ్రీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆపద సమయంలో డయల్100ను సంప్రదించాలి




మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

మహిళలు, విద్యార్థినిలు ఆపద సమయంలో డయల్ 100కు డయల్ చేయాలని షీ టిం ఎస్సై సునంద తెలిపారు. గురువారం స్థానిక నలంద జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్ ఆదేశానుసారం, అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించకుండా ముందుకు వచ్చి షీ టీమ్‌ను సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. సోషల్‌మీడియాను వాడుతున్న వారు వాటి పరిధిని తెలుసుకోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని సూచించారు. తమ ఫోటోలను ఎవరికి పంపరా దని వాటిని అడ్డుపెట్టుకొని బ్లాక్‌మెయిల్ చేసే అవకాశం ఉందని అన్నారు. ఎటువంటి సమస్య వచ్చినా షీ టీమ్‌కు పిర్యాదు చేసే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, బాధితులు షీటిమ్ ఆఫీస్‌కు రాలేని పరిస్థితిలో వాట్సప్ నెంబర్లు 8712656935, 7901142009 లను సంప్రదిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సదస్సులో కళాశాల కరస్పాండెంట్ డొలి సత్యానారాయణ, ప్రిన్సిపల్ శ్రీపాల్‌రెడ్డి, కృష్ణప్రసాద్, అద్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# వైరా ఆయకట్టు పరిధిలో పంటలను కాపాడాలి

- రైతులు ఆందోళన, వినతి- 18న మహా ధర్నా 20 నుంచి రైతు దీక్ష

వైరా నియోజకవర్గ అభ్యర్థులు ప్రత్యక్షంగా పాల్గొనాలి: బొంతు రాంబాబు



వైరా,నవంబర్16,ప్రభాతవార్త:

వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోకుండా కాపాడాలని కోరుతూ ఆయకట్టు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రైతులు వైరా ఐబిడిఈ కార్యాలయం వద్ద రైతులు తమ వరి పంట పొలాలు నుంచి వరి దుబ్బులు తీసుకొచ్చి అధికారులకు తమ పంట పరిస్థితి వివరించి ఆందోళన చేసి డిఈ శ్రీనివాసరావుకు రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,వైరా సొసైటీ మాజీ చైర్మన్ తాతా రంగారావు మాట్లాడుతూ ఆయకట్టు పరిధిలో 20వేల ఎకరాల్లో వరి పంట ఒక్క తడి అందిస్తే రూ.100కోట్ల విలువ గల పంట రైతు చేతికి వస్తుందని, లేకపోతే రైతులు చేతి నుండి ఖర్చు చేసిన రూ. 50కోట్లతో పాటు శ్రమ కూడా కోల్పోతారని అన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. వైరా రిజర్వాయర్ ప్రస్తుతం ఉన్న 10 అడుగులు నీరు విడుదల చేయవద్దనే ప్రభుత్వ ఆదేశాలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరధకు వినియోగించిన నీటికి ప్రత్యామ్నాయంగా సాగర్ జలాలు ఒక్క టిఎంసి వైరా రిజర్వాయర్‌కు తక్షణమే విడుదల చేయాలని కోరారు. సాగునీటి విడుదల రెండు రోజుల ఆలస్యం అయిన రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. సన్నచిన్నకారు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రత్యక్ష రైతు ఉద్యమ కార్యచరణకు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. నవంబర్ 18న వైరా ఇరిగేషన్ కార్యాలయం వదనద రైతులు మహా ధర్నా, 20న రైతు దీక్ష జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూసలపాడు సొసైటీ చైర్మన్ గాలి శ్రీనివాసరావు, వైరా సొసైటీ డైరెక్టర్ వనమా చిన్న సత్యనారాయణ, సుంకర సుధాకర్, మల్లెంపాటి రామారావు, పారుపల్లి కృష్ణారావు, గొల్లపూడి హరినాధబాబు, పైడిపల్లి సాంబశివరావు, హరి వెంకటేశ్వరరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, జాలాది గోపాలరావు, సైదులు, బెజవాడ వీరభద్రం, కామినేని రవి, బాజోజు రమణ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఓటరు పోల్ స్లిప్‌ల పంపిణీ



మహబూబాబాద్, నవంబర్16, ప్రభాతవార్త

రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఓటర్లకు గురువారం ఓటర్లకు పోల్ స్లిప్‌లను బిఎల్‌వో స్నేహబిందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 241బూత్‌స్థాయిలో పోల్‌స్లిప్‌లతో పాటు ఓటరు గైడెన్స్ బుక్‌లను ఓటర్లకు అందజేశారు. బూత్‌లెవల్‌లో ఇంటింటికి తిరిగి ఓటరుస్లిప్‌లను అందజేసి వారి ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఓటు వజ్రాయుధం లాంటిదని దానిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓటర్లు పాల్గొన్నారు.,

## పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



మరిపెడ, నవంబర్16, ప్రభాతవార్త

ఈ నెల 21న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు రానున్నందున అందుకు తగ్గట్టుగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తొర్రూరు డిఎస్పి వెంకటేశ్వరబాబు అధికారులను ఆదేశించారు. గురువారం మున్సిపల్ కేంద్రంలో మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావుతో కలసి సభ ఏర్పాట్లను పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. సభా ప్రాంగాణం విశాలంగా ఉండాలని, హెలిపాడ్ సమీపంలో ఎలాంటి ఎత్తైన చెట్లు లేకుండా చూడాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో సిఎం సభను ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. ఈ పరిశీలనలో ఎస్సై పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై పోలీసుల దాడి

గార్ల, నవంబర్16 ప్రభాతవార్త:



మండల పరిధిలోని చిన్నకిష్టాపురం పంచాయితీ మంగలీ తండా గ్రామంలో నాటుసారా నడుపుతున్న స్థావరాలపై గురువారం పోలీస్‌సిబ్బందితో దాఢులు నిర్వహించినట్లు ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రానున్న ఎన్నికల దృష్ట్యా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగలితండా గ్రామంలో నడుపుతున్న ప్రభుత్వ నిషేదిత గుడుంబా స్థావరాలపై దాఢులు చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా 400లీటర్ల బెల్లంపానకంను ద్వంసం చేసి 10లీటర్ల నాటుసారాను స్వాదీనం చేసుకోవడం జరిగిందని, సంబందిత వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని పెర్కొన్నారు. ప్రభుత్వ నిషేదిత గుడుంబా తయారు చేసిన, అమ్మచూపినా చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది శ్రీనివాస్, తదితరులున్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపిద్దాం

**సోనియమ్మ రుణం తీర్చుకుద్దాం: ఎమ్మెల్యే అభ్యర్థి మురళీనాయక్**

**గ్రామాల్లో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరికలు**

*నెల్లికుదురు,నవంబర్ 16, ప్రభాతవార్త*





కాంగ్రెస్‌ను గెలిపించుకుని,తెలంగాణ ప్రజలకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకుద్దామని కాంగ్రెస్ పార్టీ మానుకోట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ అన్నారు.గురువారం ఉమ్మడి మండలంలోని బొద్లాడ,మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి, పార్వతమ్మగూడెం, వస్రాం తండ,దుర్గాభవాని తండ, జామ్లా తండ,రావిరాల,మధనతుర్తి గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించగా,ఆయా గ్రామాల్లోని ప్రజలు బ్రహ్మరథం పట్టున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికై కృషి చేస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.2లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సోనియమ్మ నేతృత్వంలో ప్రకటించిన 6గ్యారెంటీలను అధికారంలోకి రాగానే అమలు చేసి తీరుతాం అన్నారు. భూఖబ్జా దారులను ఓడించి,ప్రజలకు సేవచేసే స్థానికుడినైన తనకు చేతిగుర్తుపై ఓటువేసి గెలిపించేకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తాను ప్రజల మనిషినని,ప్రజా సమస్యలు తెలుసునని తనను గెలిపిస్తే ప్రజల సమస్య తన సమస్యగా భావించి తీరుస్తామన్నారు. తాను ప్రచారం బాగంగా గ్రామాల్లో తిరుగుతుంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతో అపూర్వ ఆదరణ లబిస్తుందన్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు,వివిధ పార్టీల నాయకులు,ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా తరలివచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతామంటు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం శుభ పరిణామన్నారు.మానుకోట బిడ్డగా మీ మురళీనాయక్ చేతిగుర్తుపై ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.కాగ మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్‌తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ చేరగా వారిని మురళీనాయక్ సాదరణంగా అహ్వానించారు.అనంతరం బ్రాహ్మణకొత్తపెల్లి ప్రచార వేధిక ప్రజల మధ్యలో కాంగ్రెస్ పార్టీ క్రియాశీల నాయకులు కాసం రంజిత్‌రెడ్డి జన్మధిన కేక్‌ను కట్‌చేసి జన్మధిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నాయకులు సత్యపాల్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి,సిపిఐ నాయకులు అజయ్ సారధి,కాసం లక్ష్మారెడ్డి,రంజిత్‌రెడ్డి,మాజీ జడ్పిటీసీ ఎచ్ వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, నాయకులు పెరుమాండ్ల మల్లేషం,పిట్టల మురళి,జెల్ల సోమయ్య, ప్రభాకర్, పెరుమాండ్ల శంకర్, పెరుమాండ్ల శ్రీదర్,గోగుల మల్లయ్య, పట్నశెట్టి నాగరాజు, కొప్పు శ్రీను,ఎల్లారెడ్డి,మట్ట వెంకట్‌రెడ్డి,తోట యాకయ్య,వెన్నం క్రాంతి, పులి వెంకన్న,శ్రీనివాస్,నర్సయ్య, బరిగెల సమ్మయ్య,బత్తిని మల్లయ్యలతోపాటు ఆయా గ్రామాల పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటాం**

**సిపిఐ బలపర్చిన పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**కైకొండాయిగూడెం కార్పొరేటర్‌తో పాటు వెయ్యి కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక**



**ఖమ్మం రూరల్, నవంబర్ 16, ప్రభాతవార్త**

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మన ఓట్లపై గెలిచి జల్లుకున్న కుంకాలు ఆరకముందే పార్టీ ఫిరాయించడమే కాకుండా దౌర్జన్యంగా ఈ విధంగా ఇబ్బందులు కలిగించడం దుర్మార్గమన్నారు. ఖమ్మం రూరల్ మండల పరిధిలోని కైకొండాయిగూడెం 1 డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సెన్, సుమారు వెయ్యికిపైగా కుటుంబాలు నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరాయి. వీరికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పొంగులేటి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రతి ఒక్కరూ తనకు చెబుతున్న ఒకే ఒకసక మాట తమపై ఇష్టానుసారంగా అక్రమ కేసులు బనాయించినట్లుగా తెలుపుతున్నారని అన్నారు. డిసెంబర్ 9న రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని అన్నారు. ఈ కేసుల విషయంపై తాను, తుమ్మల, భట్టి అనేక వేదికలపై కార్యకర్తలకు హామీ ఇచ్చామన్నారు. ఇచ్చిన మాట, చేసిన వాగ్దానాలను ఒక్క అడుగు కూడా వెనక్కి వేసేది లేదన్నారు. విచారణ చేయించి అక్రమ కేసులు అన్నింటిని ఏ విధంగా డ్రాప్ చేయించాలో చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇంకా 12 రోజుల మాత్రమే సమయం ఉందని,కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో తుమ్మలను, పాలేరులో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా మీ పరిచయాలను బట్టి బంధువులు, ఫ్రెండ్స్, శ్రేయాభిలాషులతో మాట్లాడి కాంగ్రెస్‌కు ఓట్లు వేయించే ప్రయత్నం చేయాలన్నారు. తుమ్మల మాట్లాడుతూ నా అభిమతం ఎపుడూ అభివృద్ధిని, గ్రామాల్లో ఘర్షణ వాతావరణం తనకు ఇష్టం ఉండదన్నారు. రాజకీయాలు విధాన పరంగా ఉండాలే తప్ప దాడులు చేసుకునే విధంగా ఉండకూడదన్నారు. మంచి రోజులు రాబోతున్నాయని, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ప్రజల్లో ఉంటూ కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. పొంగులేటి, తుమ్మల వేరు కాదని, తామిద్దరూ ఒక్కటేనన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు రారెడ్డి శ్రీ చరణ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గా ప్రసాద్, జిల్లా నాయకుడు బాలసాని లక్ష్మీ నారాయణ, మండల నాయకులు కన్నేటి వెంకన్న, బైరు హరినాథ్‌బాబు, మద్ది వీరారెడ్డి, బోడ వీరన్న, స్థానిక నాయకులు నాగాటి రాజు, భూక్యా ఉపేందర్, శీలం వెంకన్న, సిహెచ్. వీరాస్వామి, అక్కి రామయ్య, పందుల శివారం రామయ్య, నాగయ్య, ఎల్ వెంకన్న, సంపెట ఉపేందర్, గిరి, గంగావత్ శ్రీనివాస్, షేక్ సబీక్, బి.అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన

*నెల్లికుదురు, నవంబర్ 16, ప్రభాతవార్త*





మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహణ కలిగించారు.కార్యక్రమంలో కళాశాల ప్రన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మర్సకట్ల అనీల్ కుమార్‌లు మాట్లాడుతూ...ఓటు హక్కు వజ్రాయిదం వంటిదని,ఓటు హక్కును వినియోగించుకునేందకు సమాజంలోని ప్రతి ఒక్కరికి అవగాహణ కలిగించేందుకు ఎన్ఎస్ఎస్ వాలింటీర్లు కృషిచేయాలని సూచించారు. అధ్యాపకులు రామ్మూర్తి, వెంకటేశ్వర్లు,నాగేశ్వర్‌రావు,శ్రీనివాస్,బాబు,యాకన్న,సతీష్,స్పందన, అధ్యాపకేతరులు సైదా,ప్రదీప్,లక్ష్మన్,బొనగిరి గౌరీశంకర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చిన జగ్గుల్‌తండా వాసులు

**ఖమ్మం రూరల్/కూసుమంచి, ప్రభాతవార్త, నవంబర్ 16**

కూసుమంచి మండలం, లోక్యాతండా పంచాయతీ, జగ్గుల్‌తండాకు చెందిన గిరిజనులు అధికార బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చారు. తండాల్లోని సుమారు 50కి పైగా కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడియా సెట్రామ్ నాయక్, జిల్లా నాయకులు పెండ్ర అజయ్య, వార్డు మెంబర్ జర్పుల వెంకన్న ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారందరికీ పొంగులేటి ప్రసాద్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని గెలిపించడం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ చేరిన వారందరికీ పార్టీలో సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**లోక్యాతండా నుండి 10 కుటుంబాలు :**

కూసుమంచి మండలం లోక్యాతండా గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వడియా రాజుతో పాటు మరో పది కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ పొంగులేటి ప్రసాద్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## కలెక్టర్‌కు ఓటరు స్లిప్పు పంపిణీ

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 16 – ప్రభాతవార్త:**

పాల్వంచ మండలం లోని పోలింగ్ కేంద్రం నంబర్ 72 ప్రియదర్శిని పాఠశాలలో ఓటుహక్కు కలిగిన సందర్భంగా (నవభారత్ ఎదురుగా) జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆలకు ఐడీవోసీ కార్యాలయం లోని ఆమె నివాసం లో బీఎల్‌వోలు గురువారం పోలింగ్ సమాచార స్లిప్పును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఓటర్లకు పోలింగ్ స్లిప్పులు పంపిణీ చేపట్టినట్లు చెప్పారు. ఓటరు స్లిప్పు వెనుక బార్ కోడ్ ఉం టుందని, స్కానింగ్ చేస్తే పోలింగ్ కేంద్రం సమాచారం తెలుస్తుందని అ న్నారు. రానున్న 3 రోజుల్లో పోలింగ్ స్లిప్పులు పంపిణీ పూర్తి చేయాల న్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# ఓటర్ అవగాహనపై ముగ్గుల పోటీలు

### బహుమతులు అందజేత

**గూడూరు, నవంబర్ 16, ప్రభాతవార్త**



ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో అధికారులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అయితే ఈ పోటీల్లో పంచాయత రాజ్, ఐకెపి, ఐసిడిఎస్ శాఖల మహిళా ఉద్యోగులు, సిబ్బంది, గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహిస్తున్న ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా గూడూరు మండలంలో కూడా పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్న క్రమంలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ రోజారాణి తెలిపారు. ఓటరును చైతన్య పరచే విధంగా నినాదాలు, చిత్రాలతో కూడిన ముగ్గులను ఈ మూడు శాఖల మహిళా సిబ్బంది పోటీ పడి వేసారని తెలిపారు. వాటిని పరిశీలించిన అనంతరం ప్రతిభ ప్రదర్శించిన వారికి బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఉత్తమ ముగ్గులుగా గుర్తించిన వాటిలో పంచాయత్‌రాజ్ శాఖ సిబ్బంది వేసిన ముగ్గును ప్రథమ, ఐసిడిఎస్ సిబ్బంది వేసిన ముగ్గును ద్వితీయ, ఐకెపి సిబ్బంది వేసిన ముగ్గును తృతీయ బహుమతికి ఎంపిక చేసి వారికి బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం రవీందర్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఐసిడిఎస్ అధికారులు, సిసిలు పాల్గొన్నారు.




# రాజకీయంగా అణగదొక్కాలని కుట్ర పన్నారు

### అందుకే రెబల్‌గా బరిలో నిలిచాను

### మాజీ ఎంపిపి రమేష్‌నాయక్

**గూడూరు, నవంబర్ 16, ప్రభాతవార్త**

రాజకీయంగా తనను అణగదొక్కాలని డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మురళీనాయక్‌లు తమ వర్గీయులతో కుట్ర పన్నారని, అందుకే తాను పార్టీ రెబల్ అభ్యర్థిగా అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచానని మాజీ ఎంపిపి, గూడూరు సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. పార్టీని విభేధించి తాను ఎన్నికల బరిలో నిలవడానికి గల కారణాలను వివరించేందుకు గురువారం చంద్రుగూడెంలోని ఆయన నివాసగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్‌నాయక్ తన మనసులోని మాట బయటపెట్టారు. సుధీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన తమ కుటుంబం మొదటి నుండి కాంగ్రెస్‌పార్టీలో కొనసాగుతున్నామని, ఆ పరంపరలోనే తన తండ్రి ప్రాణాలు కూడా కోల్పోయాడన్నారు. ఆ తర్వాత తమ ప్రాంతంలో కాంగ్రెస్‌పార్టీని నమ్ముకొని ఉన్నవారికి అండగా నిలిచేందుకు 1998లోనే తాను రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు దగ్గరయ్యానని, గ్రామ సర్పంచ్‌గా ప్రజా క్షేత్రంలో నిలిచానని ఆ తర్వాత తన రాజకీయ జీవితంలో వెనుతిరిగి చూడలేదన్నారు. నాయకుడిగా ప్రజల మధ్యన ఉంటూ ఒకసారి ఎంపిపిగా సేవలందించి ఆ తర్వాత 2018లో గూడూరు సర్పంచ్‌గా పోటీ చేసి గెలిచి తన సేవలను మరింత విస్తృతం చేసానన్నారు. తన స్వయంకృషితోనే నాయకుడిగా ఎదిగానని పార్టీ పరంగా తనకు ఏనాడు ప్రోత్సాహం లభించలేదన్నారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ తర్వాత 2009 నుండి ఇప్పటి వరకు మూడు సార్లు మానుకోట టికెట్ కోసం ప్రయత్నించి విఫలమయ్యానన్నారు. తీరా సమయానికి ఎవరోఒకరిని పార్టీ ముందుకు తెచ్చి పెట్టడంతో పార్టీ ఆదేశాలమేరకు తన ప్రయత్నాలను త్యాగం చేసానన్నారు. ఈసారైన పార్టీ టికెట్ దక్కించుకోవాలన్న పట్టుదలతో డిసిసి అధ్యక్షుడు ఆదేశించిన విధంగా వ్యవహరిస్తూ వచ్చానని, పార్టీ కార్యకలాపాలన్నింటికీ తానే ఖర్చులు భరించానని అన్నారు. కాని డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి కేవలం ఒక వ్యక్తికి మాత్రమే తన మద్దతు ఇస్తూ చివరికి టికెట్ కూడా ఆయనకే ఇప్పించుకున్నారని ఆరోపించారు. ఆ తర్వాత తనను కావాలనే పక్కకు పెట్టే ప్రయత్నాలకు తెర లేపారని, రాజకీయంగా అణగదొక్కాలని కుట్ర పన్నారని ఆరోపించారు. పదేళ్లుగా మండలంలో బిఆర్ఎస్‌ను తట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటూ వచ్చిన వారిని పట్టించుకోకుండా మురళీనాయక్ తన ఒంటెద్దు పోకడలతో మండలంలో పార్టీలో గ్రూపులను ప్రోత్సహించాడన్నారు. టికెట్ తెచ్చుకున్న తర్వాత కూడా అదే పోకడలను ప్రదర్శించాడని అన్నారు. ఎన్నికల ముందే ప్రత్యక్షమయ్యే నాయకులు కొందరిని వెంటవేసుకొని పార్టీని నమ్ముకొని ఉన్న



వారిని అణగదొక్కే ప్రయత్నం చేసారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తాను పార్టీ నుండి తప్పుకుంటానని అప్పుడే చెప్పినప్పటికీ చర్చల పేరుతో నమ్మబలికి మోసం చేసారన్నారు. పైగా తాను డబ్బులు డిమాండ్ చేసినట్లు తనపై దుష్ప్రచారాలకు కూడా దిగారని, ఆ విషయాన్ని మురళీనాయక్ మీడియా ముందు రుజువు చేస్తే తాను తక్షణమే రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ చేసారు. పార్టీ పరంగా తనకు ఎలాంటి న్యాయం చేయకపోగా చివరికి బదనాం చేసే పరిస్థితికి రావడంతో తానేంటో చూపించాలనే పట్టుదలతోనే నామినేషన్ వేసానని, ఆ తర్వాత కూడా డిసిసి కానీ, అభ్యర్థి కానీ తనతో మాట్లాడలేదని, మండలంలో తమ కార్యకలాపాలు తాము కొనసాగిస్తూ ఏమీ పట్టనట్లు వ్యవహరించారని అన్నారు. అందుకే ఎన్నికల బరిలో నిలవాలని గట్టిగా నిర్ణయించుకొని నామినేషన్ ఉపసంహరించుకోలేదని రమేష్‌నాయక్ స్పష్టం చేసారు. తాను నమ్ముకున్న ప్రజలే ఆదరించి తనకు న్యాయం చేస్తారన్నారు. ఈ సమావేశంలో మండల మల్లేష్, లక్ష్మణ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# టిపిసిసి వద్ద కాంగ్రెస్‌లో చేరిన చల్లా

**గూడూరు, నవంబర్ 16, ప్రభాతవార్త**



గూడూరు పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి గురువారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. తన అనుయాయులు, స్థానిక పార్టీ నాయకులతో కలిసి గురువారం ఉదయమే హైదరాబాద్ తరలివెళ్లిన లింగారెడ్డి పార్టీలో చేరగా రేవంత్‌రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఆయన వెంట బొల్లెపెల్లి గ్రామ సర్పంచ్ లవుడ్యా సునిత, ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, గుండెంగ మాజీ ఎంపిటిసి శంకర్, భూపతిపేటకు చెందిన మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ పెదకాసు కుమారస్వామి, తెలంగాణ జాగృతికి రాజీనాయమా చేసిన గూడూరుకు చెందిన పానుగంటి వీరస్వామిలతో పాటు పలువురు గురువారం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నూనావత్ రాధ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ వేం శ్రీనివాసరెడ్డి, బుడిగె సతీష్, మాజీ జెడ్పీటీసి సంజయ్‌కుమార్, కంకటి ఉప్పలయ్య, కన్నెబోయిన వెంకన్న, ఒర్సు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో కొనసాగుతున్న కార్తీకమాసోత్సవాలు

**గూడూరు, నవంబర్ 11, ప్రభాతవార్త**



గూడూరులోని సనాతన శివాలయంలో పవిత్ర కార్తీక మాసోత్సవాలను నిత్య పూజా కార్యక్రమాలతో కొనసాగిస్తున్నారు. ఈనెల 14 కార్తీకమాసం ప్రారంభం కాగా ఆరోజు నుండే శివాలయంలో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఆరోజు నుండి ప్రతి నిత్యం తెల్లవారుజామున ఆలయంలో శివలింగానికి ప్రత్యేక పూజలు, అర్చనలు, హోమాలు నిర్వహిస్తున్నారు. రోజుకో రీతిలో శివలింగాన్ని అలంకరించి మంగళహారతులు పడుతున్నారు. రాత్రి వేళ కూడా పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్థంభానికి ఆకాశదీపావిష్కరణ చేస్తున్నారు. శివాలయంలో జరిగే నిత్య పూజా కార్యక్రమాలకు హాజరవుతున్న భక్తులు విగ్రహాల రూపంలో ఉన్న శివపార్వతులను దర్శించుకొని వేడుకుంటున్నారు.

# పరకాల అభివృద్ధి ప్రధాత ధర్మారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

### -సంగెం మండల ఎంపీపీ కందకట్ల కళావతి

**సంగెం, ప్రభాతవార్త**



పరకాల నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత చల్లా ధర్మారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని సంగెం మండల ఎంపీపీ కందకట్ల కళావతి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగెం మండల కేంద్రంలో ఎంపీపీ కళావతి కుకుంమ బొట్టుతో ఇంటిఇంటి ప్రచారం కార్యక్రమం చేపట్టారు. ఇందులో ప్రతి మహిళకు బొట్టు పెట్టుచూ చల్లా ధర్మారెడ్డి చేసిన పలు అభివృద్ధి సంక్షేమాల కార్యక్రమాలు వివరిస్తూ ప్రచారం చేపట్టారు. అనంతరం గ్రామా పార్టీ అధ్యక్షులు అప్పె నాగర్జున శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న కళావతి మాట్లాడుతూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాల నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అనేక సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందరికి కల్పించాలని రెండు టర్మ్‌ల పాలనలో ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ఒప్పించి మెప్పించి జిల్లాలోని పరకాల నియోజకర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు వరుసలో నిలపారాని పార్టీల కల్మషం లేకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించాలని మళ్లీ మూడోసారి ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రతి మహిళ కార్యకర్త, కార్యకర్తలు ఈ 30వ తేదీ వరకు ఒక సైనికుడిలా పనిచేస్తూ ప్రతి ఓటర్‌ను కలిసి ధర్మారెడ్డి గెలుపు కోసం ఆహర్నిశలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండెటి బాబు, సంగెం మండల రైతు కన్వీనర్ కే నరహరి, ఎంపీటిసి మెట్‌పల్లి మల్లయ్య, నాయకులు కోడూరి సదయ్య గౌడ్, పులి వీరస్వామి గౌడ్, మునుకుంట్ల కోటేశ్వర్, మునుకుంట్ల మోహన్, పద్మ, ఉండిల మల్లీకార్జున్, నల్లతీగల రవి, గుండేటి సునీల్, మహిళలు, మహిళ నాయకురాళ్లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల అభివృద్ధి చేసిన నాయకుడు చల్లా

**-వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్**

*పరకాల, నవంబర్ 16, (ప్రభాతవార్త)*

పరకాల అభివృద్ధి చేసిన నాయకుడు చల్లా ధర్మారెడ్డి అని వరంగల్ ఎంపీ పసునూరి దయకర్ అన్నారు. గురువారం పరకాల మండలం లోని నాగారం గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కలిసి వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ పరకాల అభివృద్ధి చేసిన నాయకుడు గతంలో ఎవరు లేరని, అభివృద్ధి చేసిన నాయకుడు ఒక్క ధర్మారెడ్డి అని పేర్కొన్నారు. అన్ని కులాల వారికి సమన్యాయం చేస్తూ నియోజకవర్గంను ముందుకు



తీసుకు వెళ్తున్నారని, గుండా ఇజం లేని రాష్ట్రంగా ఉండాలంటే, ప్రశాంత వాతావరణం ఉండలాంటే ముఖ్య మంత్రి కేసీఆర్ ఉండాలని అన్నారు. నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపి పార్టీల కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. ఇల్లందు నియోజక వర్గాన్ని 50 ఏళ్లలో ఎందరో నాయకులు పాలించారని, అయినా ప్రజలు పట్టించుకోలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో నేడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభి వృద్ధిలో ముందుకు దూసుకెళ్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు అమలు చేస్తున్నా యన్నారు. మంచి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి అండగా ఉండాలని, కేసీఆర్ నాయ కత్వాన్ని బలపరచాలని కోరారు. కారు గుర్తు మీద ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో వరంగల్ జిల్లా మొత్తం లోనే ఎక్కువ నిధులు తీసుకువచ్చి నియోజక వర్గంను అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వ్యయ నిర్వహణ వివరాలు సమర్పించండి

**రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా**

**ప్రచార వ్యవధిలో 3 పర్యాయాలు ఎన్నికల పరిశీలకులకు తెలియజేయాలి**

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 16, ప్రభాతవార్త*

ఎన్నికల వ్యయ నిర్వహణ వివరాలు ఎన్నికల పరిశీలకులకు సమర్పించాలని వరంగల్ (తూర్పు) రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు వరంగల్ (తూర్పు) 106 అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచార వ్యవధిలో వ్యయ నిర్వహణకు చెందిన రిజిస్టర్‌ను మూడు పర్యాయాలు అనగా ఈనెల 18, 22, 27 తేదీల్లో బల్దియా ప్రధాన కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అభ్య ర్థులు వ్యక్తిగతంగా గాని వారి ఏజెంట్ల ద్వారా ఉదయం 10.30 నుండి సాయంత్రం



5లోగా కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్ సింగ్‌కు సమర్పించాలని కోరుతూ నోటీసులు అందజేయడం జరిగిందన్నారు. పైన సూచించిన రోజులలో ఎవరైనా తనిఖీ కోసం రిజిస్టర్‌లను సమర్పించ డంలో విఫలమైతే ఎన్నికల ఖర్చుకు సంబంధించిన రోజువారీ ఖాతాను సమ ర్పించడంలో అతను విఫల మైనట్లుగా భావించబడి శిక్షార్హులవుతారని ఈ సందర్భంగా ఆర్ఓ తెలిపారు.

# అభివృద్ధి చూసి ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించాలి

**-ప్రచారంలో దూసుకపోతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు**

*దేవరుప్పుల, నవంబరు 16 (ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలంలోని పలు తండాలు, గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పాలకుర్తి





నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి దయాకర్‌రావు గడప గడపకు బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావుకు మండల నాయకులు, గ్రామ కార్యకర్తలు, మహిళలు బతుకమ్మలు, కోలాటాలు, పూలతో మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. గ్రామవాసులతో దయాకర్‌రావు కలిసి నాట్యంచేసి అనంతరం గ్రామదేవతలను దర్శించుకున్నారు. అనంతరం జానపద గాయని కనకవ్వ రేలారే ఫేం గంగల పాటలు పాడారు. అనంతరం పార్టీ అభ్యర్థి, మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ అరవై ఏళ్లలో చేయని అభివృదినద కాంగ్రెస్‌పార్టీ పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ చేసి చూపించిందని, మొదట దేవరుప్పుల మండల, గ్రామాల్లో వచ్చినప్పుడు రోడ్లన్నీ గుంతలమయమై, భూము లన్నీ ఎండిపోయిన పొలాలతో కనపడేవని, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామానికి నాణ్యమైన రోడ్లు, కరెంటు, పచ్చని పొలాలు దర్శనమిస్తున్నాయన్నారు. ఎర్రబెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో గ్రామాలలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇప్పించి స్వయం ఉపాధి కల్పించామని, డ్రైవింగ్ లైసెన్స్, కరోనా కాలంలో నియోజకవర్గ ప్రజలకోసం నా ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా మందులు అందచేసి రెండువేల మందికి తన సొంత డబ్బులతో వైద్యం అందించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేస్తుందని, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి యశస్వినిరెడ్డికి రాజకీయ అనుభవం లేదని, తాను చెప్పే మాయ మాటలు నమ్మి ఓటువేసి మోస పోవద్దని మరోసారి తెలుపు తున్నా న్నారు. ఎర్రబెల్లి ఎప్పుడు ప్రజల మధ్యనే ఉంటాడని, వారు అమెరికా నుంచి వచ్చి వెళ్లే చుట్టాల లాంటి వారు అని, పల్లెకష్టాలు రైతుల బాధలు అమెరికాలో ఉండే ఝాన్సీ రెడ్డికి ఏం తెలుసని, ఎల్లప్పుడు మీ కుటుంబంలో ఓ పెద్దకొడుకులా మీ తోడు ఉండి మీ బాటలో వెనకాలే ఉండే వ్యక్తిని ఆదరించి అధిక మెజార్టీతో



గెలిపించాలని దయాకర్‌రావు తెలిపారు. అనంతరం మంత్రి సమక్షంలో పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, బస్వ మల్లేశం, చింతరవి, వంగ అర్జున్, కోతి ప్రవీన్, సోమన్న, సుడిగెల హనుమంతు, కొక్యనాయక్, మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభ్యర్థులపై డేగ కన్ను!

**-నామినేషన్ నుంచే అభ్యర్థి పెట్టే ఖర్చు ప్రతి పైసా లెక్కే**

**-ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలే**

*(పరకాల -ప్రభాతవార్త)*

అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులపై అధికారులు డేగ కన్ను వేస్తున్నారు. ఓటర్లను ప్రభావితం చేయకుండా చర్యలు చేపడుతున్నారు. అక్రమాలకు పాల్పడకుండా ఎన్నికల అభ్యర్థులు చేసే ఖర్చు పై నిఘా వేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి 40 లక్షలు ఖర్చు చేయాల్సి ఉంది. అభ్యర్థి ఎంత ఖర్చు పెడుతున్నాడు, ఎలా ఖర్చు చేస్తున్నారనే అంశాలపై అధికారులు పరిశీలిస్తున్నారు. ఎన్నికలలో పెట్టే ఫ్లెక్సీలు, పోస్టర్లు, ప్రచార వాహనాలు హంగులు ఆర్భాటాలకు తదితర వాటికి ఖర్చును ప్రత్యేక పరిశీలకులను ఏర్పాటు చేశారు. అభ్యర్థులు నామినేషన్ వేసిన నుంచి ఖర్చులు వివరాలు పరిగణంలోకి తీసు కుంటున్నారు. ఎన్నికలలో అభ్యర్థులు పెట్టే ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తెలియ పరచాల్సి ఉంటుంది. పోటీ చేసే అభ్యర్థులను ప్రతి కదలికలను రికార్డు చేస్తారు. ర్యాలీలు, సభల పేడ్ ఆర్టికల్ న్యూస్ తదితర వాటిని ప్రోఫార్మలో అందజేయాల్సి ఉంటుంది. కార్యకర్తలు చేసే టి టిఫిన్ భోజనం కూడా లెక్కల్లోకి వస్తున్నాయి.

# ఓటరు స్లిప్పును స్వీకరించిన కలెక్టర్

*ములుగు, నవంబర్ 16, (ప్రభాతవార్త :*



ములుగు నియోజకవర్గంలోని 136 పోలింగ్ స్టేషన్‌లో ఓటరు సమాచారం స్లిప్‌ను ములుగు జిల్లా ఎన్నికల ఇంచార్జీ, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బిఎల్ఓ సుభద్ర, సూపర్‌వైజర్ తిరుపతి ద్వారా తన ఓటరు స్లిప్‌ను గురువారం స్వీకరించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వసతులు కల్పించాలి

**17 శాతం లోపు తేమ ఉంటేనే మద్దతు ధర**

**ములుగు అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్**

*ములుగు, నవంబర్ 16, (ప్రభాతవార్త :*



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖరీఫ్ 2023-24 సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సజావుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద షెడ్, త్రాగునీరు వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరా అధికారి అరవింద్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల సంస్థ డి.ఎం రాములు, డిఆర్డీఓ రమాదేవి, డిఎంఓ, ఎంపివిఐ, డిఏఓ, జీసీసీ మేనేజర్, ఏఓ, ఏఈఓలు, ట్రాన్స్ పోర్టు కాంట్రాక్టర్, జిల్లా రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులపట్ల జాగ్రత్త వహించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*జనగామ టౌన్, నవంబరు 16 (ప్రభాతవార్త :*

ఎన్నికల విధులలో జాగ్రత్తగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. గురువారం జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య శాసనసభ ఎన్నికలు-2023లో విధులు నిర్వహిస్తున్న స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ నియోజక వర్గాలకు చెందిన సెక్టోరల్ అధికారులు, సంబంధిత ఎన్నికల సిబ్బందికి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) మేనేజ్మెంట్‌పై మాస్టర్ ట్రైనర్స్‌చే పవర్‌పాయింట్ ప్రజంటేషన్, ప్రాక్టికల్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులలో జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, ఎలక్ట్రానిక్



ఓటింగ్ మిషన్‌లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈశిక్షణ తరగతులలో జిల్లా సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, జనగామ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ, ఎన్నికల ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్ అనిల్‌కుమార్, జిల్లా అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.